నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మం, ఫిబ్రవరి 16:(నేటినిజం ప్రతినిధి): ండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ వివి.పాలెం ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలు ఎన్ని వచ్చాయి, ఎన్ని పంపిణీ చేశారు వివరాలు అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ స్వయంగా వివి.పాలెం లోని గుగులోతు కృష్ణ ఇంటికి వెళ్లి, వారి ఇంట్లో కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేసుకొని ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలు పొందిన వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.గుగులోతు కృష్ణ కు, గుగులోతు కావేరికి ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలు అందినట్లు,వీటితో కంటి చూపు చాలా మెరుగైనట్లు,ఇప్పుడు చక్కగా కనిపిస్తున్నట్లు ఆనందం వెలిబుచ్చారు.పరీక్షలు ఉచితంగా నిర్వహించి,ఉచితంగా మందులు,కళ్ళద్దాలు అందించడం చాలా గొప్ప విషయమని వారు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి జిల్లాలో మంచి స్పందన వస్తున్నట్లు తెలిపారు.ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి రీడింగ్ కళ్ళద్దాలు వెంటనే ఇవ్వడం జరుగుతున్నట్లు,ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలు అవసరమైనవారికి సరఫరా కోసం ఇండెంట్ చేసి, వారి వారి ఇండ్ల వద్దకే అందించే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.జిల్లాకు 1888 ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చేరగా, ఇప్పటికే 1305 కళ్ళద్దాలు లబ్ధిదారులకు అందజేసినట్లు ఆయన అన్నారు.జనవరి 18 న ప్రారంభమయిన కంటి వెలుగు కార్యక్రమం 100 పనిదినాల పాటు కొనసాగుతుందని, 55 బృందాల ద్వారా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు.

హైదరాబాద్ శుక్రవారం 17-2-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 148 పేజీలు:6 వెల: రూ.1/-

రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టాం : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 16: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అనేక చర్యలు చేపట్టినట్లు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి పెద్ద ఎత్తున విదేశీ, స్వదేశీ పర్యాటకులు తరలివస్తున్నారన్నారు. 'ఫ్లై హై టూరిజం' ఆధ్వర్యంలో రూపొందించిన వెబ్‌సైట్‌ను హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. తెలంగాణ రాష్ట్రం పర్యాటకులకు స్వర్గధామంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. చారిత్రక, వారసత్వ, ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన అనేక పర్యాటక ప్రదేశాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయన్నారు. తెలంగాణ పర్యాటక ప్రదేశాలకు అంతర్జాతీయ స్థాయిలో ప్రమోషన్‌ను నిర్వహించి రాష్ట్రానికి పర్యాటకులను ఆకర్షిస్తున్నామన్నారు. కార్యక్రమంలో 'ఫ్లై హై టూరిజం' నిర్వాహకులు యశ్ పాల్ వీరగోని, సోనియా తదితరులు పాల్గొన్నారు.

ఆస్ట్రేలియాలో ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఆస్ట్రేలియాలో ఘనంగా నిర్వహించారు. సిడ్నీ, అడిలైడ్, మెల్బోర్న్, కాన్‌బెర్రా, బ్రిస్బేన్, గోల్డ్ కోస్ట్ , బెండీగో, బల్లారాట్ నగరాల్లో బీఆర్ఎస్ ఆస్ట్రేలియా శాఖ అధ్యక్షుడు కాసర్ల నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. వినయ్ సన్నీగౌడ్ ఆధ్వర్యంలో మెల్బోర్న్‌లో నిర్వహించిన వేడుకల్లో కాసర్ల నాగేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.

60ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసి, ఎనిమిదేళ్ల పాలనలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు. అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామాగా నిలిచిన సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశ రాజకీయాల్లో తిరుగులేని నేతగా ఎదగాలని ఆకాంక్షించారు. సాయికృష్ణ కల్వకుంట్ల ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సాయిరాం ఉప్పు , విశ్వామిత్ర మంత్రివడగ, సతీశ్ పులిపాక, సంతోష్, వెంకటేష్ తిరువీధుల తదితరులు పాల్గొన్నారు.

చలనచిత్ర పరిశ్రమలోని ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుంది : మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, ఫిబ్రవరి 16:ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. యూసఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో తెలంగాణ టీవీ, డిజిటల్ మీడియా టెక్నీషియన్స్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన పాటను మంత్రి విడుదల చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

అనంతరం తలసాని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలిపిన గొప్పనేత సీఎం కేసీఆర్ అని అన్నారు. చలనచిత్ర, టీవీ పరిశ్రమల్లో లక్షలాది మంది జీవనం పొందుతున్నారని అన్నారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో వివిధ భాషలకు చెందిన కళాకారులకు అనేక అవకాశాలు లభిస్తున్నట్లు చెప్పారు.

'ఒకప్పుడు చలనచిత్ర పరిశ్రమ అంటే చెన్నై పేరు గుర్తొచ్చేది. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇది మనకెంతో గర్వకారణం. ఇటీవలే కాలంలో ప్రజలు టీవీ సీరియల్స్ పట్ల ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారు. చలనచిత్ర పరిశ్రమ, టీవీ ఫెడరేషన్‌లోని ఆర్టిస్టులు, టెక్నీషియన్స్‌లలో అర్హులైన వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద పెండ్లికి ఆర్థిక సహాయం, ఆరోగ్య శ్రీ కింద వైద్య సేవలు అందించడం జరుగుతుంది. పరిశ్రమలోని ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుంది. రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండాలనేదే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యం' అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

లోహిత్ జ్యూయలరీ మార్ట్‌ను ప్రారంభించిన పొంగులేటి

ఖమ్మం, ఫిబ్రవరి 16: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తల్లాడ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన లోహిత్ జ్యూయలరీ మార్ట్ ను గురువారం ప్రారంభించారు.నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.కష్టమర్ల అభిరుచికి అనుగుణంగా సేవలను అందిస్తూ వారి మన్ననలను అందుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు,డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య,గోపి శెట్టి వెంకటేశ్వర్లు,తూము వెంకటనారాయణ, గొడుగునూరి లక్ష్మారెడ్డి,గుర్రం శేషగిరి రావు,జువ్వాజి నర్సింహారావు తదితరులు ఉన్నారు.

సీఎం కేసీఆర్ జన్మదినం.. మొక్కలు నాటిన మంత్రి అల్లోల

నిర్మల్, ఫిబ్రవరి 16: ఈ నెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినం సందర్భంగా అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి నిర్మల్‌లోని క్యాంప్ కార్యాలయంలో మొక్కలు నాటారు. రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ పిలుపు మేరకు గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా మంత్రి పాల్గొన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ సంతోష్‌కు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహారం స్ఫూర్తితో ఎంపీ సంతోష్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా చాలెంజ్ పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుదన్నారు. పర్యావరణ మార్పుల నుంచి భూమిని రక్షించేందుకు ప్రస్తుతానికి ఉన్న అడవులను కాపాడుకుంటూ మొక్కలు పెంచడం తప్ప మరో మార్గం లేదన్నారు. ఈ సందర్భంగా ఎంపీ సంతోష్ కృషిని మంత్రి అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో రూ.45కోట్లతో 100 పడకల ఆసుపత్రి : మంత్రి హరీశ్‌రావు

యాదగిరిగట్ట, ఫిబ్రవరి 16:సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా యాదగిరిగుట్టలో ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. యాదగిరిగుట్టలో గురువారం రూ.45కోట్లతో 100 పడకల ఆసుపత్రికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్టకు వచ్చే భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. జిల్లాలో ఇప్పటికే పలు 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేశామని, త్వరలోనే యాదాద్రి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలో తెలంగాణలో మరో తొమ్మిది కొత్త మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. తెలంగాణలో ఇప్పటి వరకు 81వేల ఉద్యోగాల కోసం నోటిఫికేషన్లు విడుదల చేశామని తెలిపారు. యాదాద్రి దేవాలయం నిర్మాణం చరిత్రలో అద్భుతంగా చేపట్టామన్నారు. రైతుబంధు కింద రూ.60కోట్లు ఖాతాల్లో జమ చేశామన్నారు. ప్రతి రరోజూ రూ.40-50కోట్లతో విద్యుత్‌ను కొనుగోలు చేసి రైతులకు అందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలోని పత్రి గర్భిణికి రెండు దఫాలుగా న్యూట్రిషన్ కిట్‌ను అందిస్తున్నామని, రైతుల మోటార్లకు మీటర్లు బిగించకుండా ఉచిత కరెంటు అందిస్తున్నట్లు తెలిపారు.

సీఎం కేసీఆర్ పుట్టినరోజున సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

- బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య

ఖమ్మం, ఫిబ్రవరి 16: (నేటినిజం ప్రతినిధి): మన దేశానికి దిశా నిర్దేశం చేసే ప్రగతి రథసారథి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పుట్టినరోజు ఫిబ్రవరి 17న సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని బిఆర్ఎస్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య తెలియజేశారు. యువజన విభాగం సభ్యులంతా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు సేవలు అందించాలని కోరారు.తెలంగాణ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి సీఎం కేసీఆర్ భారతదేశానికే రోల్ మోడల్ గా నిలిచారని కృష్ణ చైతన్య పెర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన కొద్ది నెలల్లోనే దేశంలోనే ఇతర రాష్ట్రాల ప్రజలు తెలంగాణ సంక్షేమ పథకాల గురించి చర్చించుకుంటున్నారని వివరించారు.తెలంగాణ రథసారథి సీఎం కేసీఆర్ జన్మదినాన్ని ఒక పండుగలా ప్రజలకు అంకితం చేస్తూ సేవా కార్యక్రమాలతో నిర్వహించాలని కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు.



ఐక్యంగా ఉంటేనే గ్రామాల అభివృద్ధి

-ప్రతిమా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ వికాస్ రావు

-కొలనూరులో శుద్ధజల కేంద్రంను ప్రారంభించిన వికాస్ రావు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 16: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ, ఫిబ్రవరి 16: కోనరావుపేట మండలం కొలనూరులో గురువారం శుద్ధ జల కేంద్రంను ప్రతిమ ఫౌండేషన్ నిర్వహకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ - దీప దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ చెన్నమనేని వికాస్ దంపతులకు మహిళలు మంగళహారతులు, డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ చెన్నమనేని వికాస్ మాట్లాడుతూ శుద్ధమైన నీరు త్రాగడం ద్వారా అనేక జబ్బులు రాకుండా రక్షించు కోవచ్చు అన్నారు. గత రెండు ఏళ్ల నుండి ప్రతిమ ఫౌండేషన్ సేవ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని, మహిళ సాదికారత కోసం ప్రతిమ ఫౌండేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. గ్రామాలు అభివృద్ధి కావాలంటే గ్రామస్తులు ఐక్యంగా ఉండాలి అన్నారు.

రైతు ఉత్పత్తి దారుల సంఘం ఏర్పాటు చేసుకోవాలని, చిరు ధాన్యాలు తినడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. వ్యవసాయంకి సాంకేతిక జోడిస్తే బాగుంటుందని,వ్ సేంద్రియ ఎరువులు వాడాలని, కొత్తదనం నేర్చుకోవాలన్నారు. భావితరాలను దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని పేర్కొన్నారు

నేత, గీత, యాదవ్, కుమ్మరి, మేదరి కుల వృత్తులకు ఆదుకుంటే వర్యావరణం కూడ బాగుంటుందన్నారు. మన దేశంలో నైపుణ్యాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారన్నారు.

స్కిల్ ఇండియాను కేంద్ర ప్రభుత్వం స్టార్ట్ చేసిందన్నారు. స్కిల్ డెవల్మెంట్ మెంట్ సెంటర్ ను మాజీ గవర్నర్ విద్యాసాగర్ చాలా ఏళ్ళ క్రితమే నాగారం, రాయికల్, అమ్మక్కపెట్ లో ప్రారంభం చేశారన్నారు. జాబ్స్ తీసుకోవడం కాదని, జాబ్ ఇచ్చే స్థాయికి ఎదగాలని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అలోచన విధానంతో నడవాలన్నారు.

దీనితో పాటు మహిళ లకీ 3నెలలకి సరిపడా ఉచిత సానిటరీ న్యాపకిన్ ప్యాడ్స్ గ్రామ మహిళలకి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యమున, ఉప సర్పచ్ శంకర్, ఎంపిటిసి ప్రవీణ్, మాజీ జెడ్పిటిసి పల్లెం అన్నపూర్ణ, మాజీ ఎంపీపీ సంకినేని లక్ష్మి, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, కుల సంఘ సభ్యులు, మహిళా సంఘం సభ్యులు, ప్రతిమ ఫౌండేషన్ ప్రతినిధి కౌశిక్ రెడ్డి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అమెరికాలో లోయలో పడిన బస్సు.. 39 మంది వలసదారులు మృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16: అమెరికాలో ఘోర ప్రమాదం జరిగింది. అమెరికాలోని పశ్చిమ పనామాలో (ఖజినిజీఎజీ) వలసదారుతో (ఓతిణతీజీనిబిబ)వెళుతున్న ఓ బస్సు అదుపుతప్పి కొండపై నుంచి లోయలోపడింది.

దీంతో అందులో ప్రయాణిస్తున్న 39 మంది దుర్మరణం చెందగా, మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. కొలంబియా నుంచి డేరియన్ లైన్‌ను దాటి పనామాలోకి అక్రమంగా ప్రవేశించిన వారిని గౌలాకా శరణార్థుల శిబిరానికి తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు.

అయితే బస్సు ఆ షెల్టర్‌ను దాటి ముందుకు వెళ్లడంతో దానిని మళ్లీ హైవేపైకి తీరుసుకురావడానికి డ్రైవర్ ప్రయత్నించాడు.

ఈ క్రమంలో అటుగా వస్తున్న మరోబస్సు దానిని ఢీకొట్టింది. దీంతో అది లోయలో పడిపోయిందని పనామా అధ్యక్షుడు లారెన్సియో కార్టిజో వెల్లడించారు.

ప్రమాద సమయంలో బస్సులో 66 మంది ఉన్నారని తెలిపారు. 39 మంది మరణించగా, 20 మంది గాయపడ్డారని, మిగిలినవారి కోసం గాలిస్తున్నామని చెప్పారు.

కాగా, గతేడాది ఇదే మార్గం గుండా 2,48,000 వలసదారులు మధ్య అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించారని అధికారులు తెలిపారు. వారిలో అత్యధికంగా వెనెజులాకు చెందినవారు ఉన్నారని తెలిపారు.

నిరుపేదల జీవితాల్లో కంటి వెలుగులు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 16: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి అన్నారు.చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఉచిత కంటి పరీక్షలతో పాటు ఉచిత కంటి అద్దాలు, ఉచిత కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దారం కావ్య శ్రీ బాల్ రెడ్డి, ఉప సర్పంచ్ రాంరెడ్డి వెంకట్ రెడ్డి, నాయకులు సంతపురి బాలు, ఏరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అమెరికాలో 'యూయఫ్ఓ'ల కూల్చివేత కలకలం..!

ఇటీవల చైనాకు సంబంధించిన గూఢచర్య బెలూన్ (స్పై బెలూన్)ను అట్లాంటిస్ మహాసముద్ర ప్రాంతంలో కూల్చి వేసిన అమెరికాలో వరుసగా మూడు 'గుర్తు తెలియని ఎగిరే వస్తువు(అన్ఐడెంటిఫైడ్ ఫ్లైయింగ్ ఆబ్జెక్ట్స్, యూయఫ్ఓ)'లను కూడా కూల్చివేయడం ఓ కలకలమైన వార్తగా గుర్తిస్తున్నారు. 28 జనవరి 2023న అమెరికా గగనతలంలో కనిపించిన చైనా గూఢచర్య బెలూన్‌ను 04 ఫిబ్రవరిన యూయస్ కూల్చివేయడంతో రెండు దేశాల మధ్య దౌత్య సంక్షోభం ఏర్పడినట్లు పెంటగన్ అధికారులు భావిస్తున్నారు. మూడు బస్సుల సైజ్‌లో ఉన్న చైనా బెలూన్ యూయస్ గగనతలంపై 65,000 అడుగుల ఎత్తున ఎగరడం గమనించిన అమెరికా వెంటనే తీవ్ర స్వరంతో స్పందించి కూల్చివేయడం చూసాం. చైనా బెలూన్‌ను కూల్చివేసిన తరువాత యూస్, కెనడాలు అతి అప్రమత్తం కావడం, గగనసీమ గస్తీ వ్యవస్థలను పెంచడం జరుగుతున్నది. యూయస్ మిలటరీ అంచనాల ప్రకారం అమెరికా రక్షణ వ్యవస్థల నిఘా సమాచార సేకరణ నిమిత్తం చైనా బెలూన్‌ను వాడడం జరిగినట్లు భావిస్తున్నారు.

యూయఫ్ఓల కూల్చివేత కలకలం:

అలస్కా ప్రాంత సముద్రంలో ఒక కారు సైజ్‌లో ఉన్న ఒక గుర్తు తెలియని "ఎగిరే వస్తువు(యూయఫ్ఓ)"ను యూయస్ ఫైటర్ జెట్ 10 ఫిబ్రవరిన కూల్చి వేసినట్లు అధికారులు వెల్లడించారు. ఫిబ్రవరి 11న సిలిండర్ ఆకారంలో ఉన్న మరో యూయఫ్ఓను అలస్కా సరిహద్దులోని యుకోన్ ప్రాంతంలో అమెరికన్ యఫ్-22 ఫైటర్ కూల్చివేసినట్లు కెనడా అధికారులు తెలుపడం కొంత ఆందోళన కలిగించే వార్తగా గుర్తించారు. ఈ యూయఫ్ఓ లక్ష్యం ఏమిటో పూర్తిగా తెలియనప్పటికీ గగనసీమ నియమాలను ఉల్లంఘించడం తీవ్ర పరిణామంగా కెనడా అధికారులు గుర్తిస్తున్నారు. 12 ఫిబ్రవరిన 20,000 అడుగుల ఎత్తున మోంటానా, మిచిగాన్ ప్రాంతాల్లో కనిపించిన అష్టభుజ ఆకారం కలిగిన యూయఫ్ఓను వరుసగా మూడవసారి కూల్చి వేసినట్లు ప్రకటించారు.

గ్రహాంతరవాసుల పనేనా..!

కొద్ది రోజుల వ్యవధిలోనే మూడు యూయఫ్ఓలను కూల్చివేసిన అమెరికా అధికారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ యూయఫ్ఓలు గ్రహాంతరవాసుల పని కావచ్చని కూడా ఆలోచిస్తున్నారు. ఎలాంటి మానవ ఉనికి కనిపించని ఈ యూయఫ్ఓలు ఎలాంటి సమాచారాన్ని లేదా సిగ్నల్స్‌ను పంపకపోయినప్పటికీ ఇవి దేశ రక్షణ వ్యవస్థలకు, పౌర విమాన రద్దీకి తీవ్ర ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. మూడు రోజుల్లో మూడు రహస్య మానవరహిత యూయఫ్ఓలు గగనతలంలో విహరిస్తున్నల గుర్తుతెలియని వస్తువులను లేదా ఏలియన్స్‌ను గుర్తించడం దేశ భద్రతకు, పౌర విమాన రక్షణకు ప్రమాదకరంగా మారినట్లు అందరు అంగీకరిస్తున్నారు.

అమెరికా ఎదుర్కొంటున్న ఈ ప్రమాదకర అనుభవంతో ప్రపంచ దేశాల రక్షణ వ్యవస్థలు తమ తమ గగనసీమ గస్తీలను పెంచడం, ఈ యూయఫ్ఓల లక్ష్యం, మూలాలను తెలుసుకునే పరిశోధనలకు పదును పెట్టడం సముచితంగా ఉన్నది. ప్రపంచవ్యాప్త దేశాల రక్షణ వ్యవస్థలు అమెరికా వ్యవస్థల స్థాయిలో ఉండకపోవచ్చని, యూయఫ్ఓలు గగనతలంలో తిరిగినా గుర్తించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అన్నీ దేశాలకు లేకపోవచ్చని కూడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అమెరికా రక్షణ వ్యవస్థలను తెలుసుకోవడానికి చైనా సంధించిన గూఢచర్య బెలూన్ ఘటన ముక్తకంఠంతో ఖండించవలసిందే. ఇలాంటి అంతర్జాతీయ గగనసీమ నియమాలకు విరుద్ధంగా జరిపే గూఢచర్య ఘటనలు రాబోయే రోజుల్లో అత్యంత ప్రమాదకరంగా మారక ముందే తగు చర్యలు తీసుకోవాలని పౌర సమాజం కోరుకుంటున్నది.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

గుల్మార్గ్‌లో ముగిసిన ఖేలో ఇండియా వింటర్ గేమ్స్

-విజేతలకు పతకాలు ప్రదానం చేసిన క్రీడల శాఖ సహాయ మంత్రి నిసిత్ ప్రామాణిక్

-జమ్మూ కాశ్మీర్ లో నూతన యుగం ప్రారంభం. ప్రతిభతో దేశానికి గర్వ కారణంగా నిలిచిన జమ్మూ కాశ్మీర్ క్రీడాకారులు .. కేంద్ర మంత్రి

-26 స్వర్ణాలు, 25 రజతాలు, 25 కాంస్య పతకాలు సాధించి పతకాల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జమ్మూ కాశ్మీర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:ఖేలో ఇండియా 3వ వింటర్ గేమ్స్ ఈ రోజు గుల్మార్గ్ లో ముగిసాయి. క్రీడల పోటీల్లో క్రీడాకారులు, పర్యాటకులు మరియు వివిధ విభాగాల అధికారులతో సహా 2000 మందికి పైగా పాల్గొన్నారు. 26 స్వర్ణాలు, 25 రజతాలు, 25 కాంస్య పతకాలు సాధించి పతకాల పట్టికలో జమ్మూ కాశ్మీర్ అగ్రస్థానంలో నిలిచింది. మహారాష్ట్ర 13 స్వర్ణాలు, 8 రజతాలు, 6 కాంస్య పతకాలతో రెండో స్థానంలో నిలిచింది. హిమాచల్ ప్రదేశ్ 10 స్వర్ణాలు, 14 రజతాలు, 7 కాంస్య పతకాలు సాధించింది. ఆర్మీ 10 స్వర్ణాలు, 10 రజతాలు, 9 కాంస్య పతకాలు సాధించింది.

క్రీడల ముగింపు కార్యక్రమానికి కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ సహాయ మంత్రి నిశిత్ ప్రామాణిక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి ప్రేమ్ కుమార్ ఝా , యువజన సర్వీసులు, క్రీడలు, పర్యాటక మంత్రిత్వ శాఖ కార్యదర్శి సర్మద్ హఫీజ్, జమ్ముకశ్మీర్ క్రీడా మండలి కార్యదర్శి నుజాత్ గుల్, గుల్మార్గ్ డెవలప్ మెంట్ అథారిటీ సీఈవో, వింటర్ గేమ్స్ రౌఫ్ ట్రంబూ అధ్యక్షుడు మేజర్ జనరల్ ఆర్కే సింగ్, సంబంధిత శాఖల అధికారులు, క్రీడాకారులు, పర్యాటకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

గుల్మార్గ్ లో జరిగిన 3వ ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ మునుపటి ఈవెంట్లతో పోలిస్తే పెద్ద ఎత్తున జరిగాయని కేంద్ర హోం, యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ సహాయ మంత్రి అన్నారు. ఇతర అంతర్జాతీయ పోటీల స్థాయిలో భవిష్యతులో వింటర్ గేమ్స్ నిర్వహిస్తామని ఆయన అన్నారు.

జమ్మూ కాశ్మీర్ లో క్రీడా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్, లెఫ్టినెంట్ గవర్నర్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వింటర్ ఒలింపిక్స్ లో పాల్గొన్న సర్ఫరాజ్ అహ్మద్, ఆరిఫ్ ఖాన్ వంటి క్రీడాకారులు మన దేశానికి గర్వకారణం గా నిలిచారన్నారు.' గత రెండేళ్ల లో ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్ లోని ప్రతి జిల్లాలో ఇండోర్ స్టేడియంలతో పాటు ప్రతి పంచాయతీలో ఆటస్థలాలు అభివృద్ధి చేసింది' అని ఆయన అన్నారు.జూనియర్ బాలికల షూ క్రీడ, స్ప్రింట్ బాలుర విజేతలకు పతకాలు ప్రదానం చేసిన మంత్రి పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచి స్వర్ణం సాధించిన జమ్ముకశ్మీర్ క్రీడాకారులను మంత్రి అభినందించారు. ఖేలో ఇండియా శీతాకాల క్రీడల నిర్వహణకు సహకరించిన వివిధ విభాగాల అధికారులు, జమ్మూ కాశ్మీర్ స్పోర్ట్స్ కౌన్సిల్, పర్యాటక శాఖ, గుల్మార్గ్ డెవలప్మెంట్ అథారిటీ, గుల్మార్గ్ కేబుల్ కార్ కార్పొరేషన్, హోటల్ యజమానులు మరియు వింటర్ గేమ్స్ అసోసియేషన్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా సర్మద్ హఫీజ్ మాట్లాడుతూ 3వ ఖేలో ఇండియా శీతాకాల క్రీడలను జమ్మూ కాశ్మీర్ లో నిర్వహించిన కేంద్ర ప్రభుత్వానికి చేసినందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు . ఐదు రోజుల కార్యక్రమాన్ని అద్భుత భూమి గుల్మార్గ్ లో మంచు పండుగగా అభివర్ణించారు. గుల్మార్గ్ దేశంలో శీతాకాలపు క్రీడల రాజధానిగా గుర్తింపు పొందింది అని అన్నారు.

వందన సమర్పణ చేసిన నూజత్ గుల్ కార్యక్రమాలు నిర్వహించడానికి సహకరించిన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, లెఫ్టినెంట్ గవర్నర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

సాలిక్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఎల్టి ఫుడ్స్ లిమిటెడ్ నిర్దిష్ట ఈక్విటీ షేర్ క్యాపిటల్‌ను కొనుగోలు చేయడానికి సీసీఐ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:సెక్షన్ 31(1) కాంపిటేషన్ చట్టం,2002 కింద ఎల్టి ఫుడ్స్ లిమిటెడ్ నిర్దిష్ట ఈక్విటీ షేర్ క్యాపిటల్‌ను సాలిక్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్ మెంట్ కార్పొరేషన్ కొనుగోలు చేయడానికి కాంపిటేషన్ కమిషన్ అఫ్ ఇండియా (సీసీఐ) ఆమోదం తెలిపింది.

సాలిక్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్మెంట్ కార్పొరేషన్ (ఎస్ఐఐసి) అనేది సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఉన్న ఒక అన్ లిస్టెడ్ పరిమిత బాధ్యత సంస్థ. ఇది సౌదీ అగ్రికల్చరల్ అండ్ లైవ్‌స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ (సాలిక్) ద్వారా పూర్తిగా యాజమాన్య నియంత్రణలో ఉంది. సాలిక్ అనేది సౌదీ అరేబియా, అంతర్జాతీయంగా వ్యవసాయం, ఆహార వస్తువుల వ్యాపార రంగాలలో ప్రత్యేకత కలిగిన వివిధ అంతర్జాతీయ కంపెనీలలో హోల్డింగ్‌లను కలిగి ఉన్న పెట్టుబడి సంస్థ. సాలిక్ వ్యవసాయ-వ్యాపారం సౌదీ అరేబియా లోకి వ్యవసాయం, సేకరణతో పాటు వస్తువులను దిగుమతి చేసుకోవడంపై దృష్టి సారించింది.

ఎల్టీ ఫుడ్స్ లిమిటెడ్ (ఎల్టీ ఫుడ్స్) అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రత్యేక బియ్యం ఆధారిత ఆహారాల వ్యాపారంలో నిమగ్నమై ఉన్న 70 ఏళ్ల వినియోగదారు ఆహార సంస్థ. ఎల్టీ ఫుడ్స్‌కి దావత్ ఫుడ్స్ లిమిటెడ్ (డి ఎఫ్ ఎల్) అనుబంధ సంస్థ ఉంది. భారతదేశంలో ఎల్టీ ఫుడ్స్, డిఎఫ్ఎల్ వ్యాపారంలో బాస్మతి, దావత్ వంటి బ్రాండ్‌లు, హెరిటేజ్, దేవయా, చెఫ్ సీక్రెట్జ్, రోజానా వంటి ఇతర ప్రాంతీయ బ్రాండ్‌ల నేతృత్వంలోని ఇతర ప్రత్యేక బియ్యం ఉన్నాయి. విలువ నుండి ప్రీమియం వినియోగదారుల వరకు విభిన్న కస్టమర్ పోర్ట్‌ఫోలియోను అందిస్తుంది.

'ఖేలో ఇండియా యూత్ గేమ్స్' మధ్యప్రదేశ్ ఎడిషన్ భాగస్వాములుగా ఎస్.బి.ఐ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:వరుసగా రెండో సంవత్సరం కూడా 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' (ఎస్.బి.ఐ) 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్' (కె.ఐ.వై.జి) ప్రధాన స్పాన్సర్‌గా కొనసాగింది. మధ్యప్రదేశ్‌లో నిర్వహిస్తున్న 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్' (కె.ఐ.వై.జి) కోసం తన స్పాన్సర్‌షిప్‌ను బ్యాంక్ పొడిగించింది. 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్' (కె.ఐ.వై.జి) 2022 ఎడిషన్‌కు కూడా ఎస్.బి.ఐ ప్రధాన స్పాన్సర్‌గా కొనసాగింది. "భారతీయ యువత క్రీడల పట్ల ఉన్న ఆకాంక్షలకు మద్దతునిచ్చే మరియు ప్రోత్సహించే ఖేలో ఇండియాతో మా అనుబంధాన్ని కొనసాగించడానికి మేము సంతోషిస్తున్నాము. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2023లో, యువ క్రీడాకారులు తమ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించడంలో తమ భాగస్వామ్యాన్ని చూసేందుకు మేము సంతోషిస్తున్నాము. ఈ భాగస్వామ్యం ద్వారా భారతీయ యువతలో క్రీడలు మరియు ఫిట్‌నెస్ విలువను పెంపొందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము" అని ఎస్.బి.ఐ తెలిపింది.

ఎస్.బి.ఐతో పాటు, డ్రీమ్ స్పోర్ట్స్ కూడా మళ్లీ కె.ఐ.వై.జి.కి స్పాన్సరర్గా వ్యవహరించింది. స్పాన్సరింగ్ ద్వారా వారి సహ-శక్తితో మరియు కె.ఐ.వై.జి బ్రాండ్‌తో మళ్లీ అనుబంధించబడినందుకు ఆనందంగా ఉందని సంస్థ తెలిపింది. డ్రీమ్ స్పోర్ట్స్ సంస్థ సీఓఓ ఉ కో-ఫౌండర్ భవిత్ షేత్ మాట్లాడుతూ ''భారతదేశంలోని యువతకు సాధికారత కల్పించాలనే మా అభిరుచిని మరియు క్రీడలను మెరుగుపరచాలనే మా దృష్టిని పంచుకునే ప్రక్రియలో భాగంగా ఖేలో ఇండియా యూత్ గేమ్స్ క్రీడా కార్యక్రమాలతో జట్టుకట్టడం మా అదృష్టం. ఈ భాగస్వామ్యం ద్వారా, భారతదేశ క్రీడా పర్యావరణ వ్యవస్థను పెంపొందించడం, క్రీడలను కొనసాగించేందుకు మా వర్ధమాన అథ్లెట్లను ప్రోత్సహించడం అనేది మా ఉమ్మడి లక్ష్యం. ఇందుకోసం పని చేయడాన్ని కొనసాగించాలని మేము ఆశిస్తున్నాము" అని అన్నారు. ఈ క్రీడల కోసం జట్టు కట్టడం ఖేలో ఇండియా మరియు స్పాన్సర్ సంస్థలు రెండింటికీ మేలు కలుగుతుంది. పని-పని సంబంధాన్ని సాధించే లక్ష్యంతో కె.ఐ.వై.జి. కోసం కార్పొరేట్ స్పాన్సర్‌షిప్‌కు ఖేలో ఇండియా ద్వారాలు తెరవడం వరుసగా ఇది రెండో సంవత్సరం.

పవర్డ్ బై స్పాన్సర్‌గా ఎస్ఎఫ్ఏ..

ఎస్.బి.ఐ మరియు డ్రీమ్ స్పోర్ట్స్ రెండూ గతంలో కె.ఐ.వై.జి తో భాగస్వామ్యాన్ని కలిగి ఉండగా.. కె.ఐ.వై.జి ఆధారితంగా స్పాన్సర్ సంస్థగా 'స్పోర్ట్స్ ఫర్ ఆల్' (ఎస్ఎఫ్ఏ) రంగంలోకి దిగడం ఇదే తొలిసారి. కొత్తగా జట్టు కట్టడం గురించి ఎస్ఎస్ఏ వ్యవస్థాపకుడు ఉ సీఈఓ రిషికేష్ జోషి మాట్లాడుతూ, "స్పోర్ట్స్ ఫర్ ఆల్ (ఎస్ఎఫ్ఏ) సంస్థ కె.ఐ.వై.జి. కోసం పవర్డ్ బై స్పాన్సర్‌గా బోర్డులోకి రావడం గౌరవంగా భావిస్తున్నాను. దేశవ్యాప్తంగా క్రీడా ఆకాంక్షను సృష్టించడం, పతకాలు గెలుచుకునే క్రీడాకారులను అందుబాటులోకి తేవాలన్న ఖేలో ఇండియా యొక్క లక్ష్యాన్ని ఎస్ఎఫ్ఏ గట్టిగా ప్రతిధ్వనింపజేస్తుందని అన్నారు. అట్టడుగు స్థాయిలో క్రీడా సంస్కృతిని నిర్మించడంలో సహాయం చేయడానికి మా అవిశ్రాంత ప్రయత్నం మరియు అటువంటి లోతైన భాగస్వామ్యంతో భారతదేశం క్రీడాలలో మేటి దేశంగా వృద్ధి చెందే ప్రక్రియను వేగవంతం చేస్తుందని మేము విశ్వసిస్తున్నామని అన్నారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ మధ్యప్రదేశ్ ఎడిషన్ జనవరి 30న మధ్యప్రదేశ్‌లోని ఎనిమిది నగరాల్లో ప్రారంభమై దిగ్విజయంగా కొనసాగింది. 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి దాదాపు 6000 మంది యువ క్రీడాకారులు ఈ క్రీడల్లో పాలు పంచుకుంటున్నారు. ఈ ఎడిషన్ గేమ్స్‌లో, కయాకింగ్, రోయింగ్ మరియు వాటర్ సలోమ్ వంటి జల క్రీడాల విభాగంలోను పోటీలను నిర్వహించారు. ఈ క్రీడలు అరంగేట్రం చేయడంతో మొత్తం 27 క్రీడా ఈవెంట్‌లలో క్రీడాకారులు తమ క్రీడా ప్రదర్శననిచ్చారు.

దివ్యాంగుల సాధికారతా విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16 నుంచి 25 వ తేదీ వరకు ముంబాయిలో 'దివ్య కళా మేళా'

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:భారత ప్రభుత్వ సామాజిక న్యాయం , సాధికారతా మంత్రిత్వశాఖ కింద గల దివ్యాంగుల సాధికారాతా విభాగం, దేశవ్యాప్తంగా గల దివ్యాంగ హస్తకళాకారులు, ఎంటర్ ప్రెన్యుయర్ల నైపుణ్యాలను, వారి ఉత్పత్తులను ప్రదర్శించేందుకు ప్రత్యేకంగా ఒక మేళాను నిర్వహించనుంది. 'దివ్య కళా మేళా ' పేరుతో జరిగే ఈ మేళాను ముంబాయిలోని ఎంఎంఆర్డిఎ?1 , బంద్రా కుర్లా కాంప్లెక్స్లో 2023 ఫిబ్రవరి 16 నుంచి ఫిబ్రవరి 25 వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ మేళా జమ్ముకాశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలతోపాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన దివ్యాంగ హస్తకళాకారులుల, కళాకారుల నైపుణ్యాలను, వారి ఉత్పత్తులను చేనేత వస్త్రాలు, ఎంబ్రాయిడరీవర్కు, ప్యాకేజ్డ్ ఫుడ్ తదితరాలను ప్రజలముందుకు తీసుకురానుంది. ఈ మేళా సందర్శకులకు అద్భుత అనుభూతిని కలిగించనుంది.

200 మందికి పైగా దివ్యాంగ కళాకారులు, వివిధ నైపుణ్యాలు కలిగినవారు , హస్తకళాకారులు, ఎంటర్ప్రెన్యుయర్లు,24 రాష్ట్రాలు, కేంద్ర ప్రాంతాలనుంచి వచ్చి ఈ మేళాలో పాల్గొంటారు.

వారు తమ నైపుణ్యాలను, ఉత్పత్తులను ఈ మేళాలో ప్రదర్శిస్తారు. గృహ లంకరణ, జీవన శైలికి సంబంధించిన వస్తువులు, దుస్తులు, స్టేషనరి, పర్యావరణ హితకర ఉత్పత్తులు, పాకేజ్ డ్ ఫుడ్, ఆర్గానిక్ ఉత్పత్తులుల, ఆటబొమ్మలు, బహుమతులు , వ్యక్తిగత అవసరాలకు వాడుకునే వస్తువులు, ఆభరణాలు, వంటి వివిధ కేటగిరీలలో వారు తమ ఉత్పత్తులను ,నైపుణ్యాలను ప్రదర్శించనున్నారు. వీరి అద్భుత నైపుణ్యాలు, వారి పట్టుదలను ఇందులో చూసి ఆయా ఉత్పత్తులను కొనుగోలు చేయవచ్చు. పది రోజుల పాటు జరిగే ఈ దివ్యాంగుల కళా మేళా ఉదయం 11 గంటలనుంచి రాత్రి 9 గంటల వరకు తెరిచే ఉంటుంది. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జరుగుతాయి. వీటిలో దివ్యాంగ కళాకారులు, ప్రముఖ వ్యక్తులు పాల్గొంటారు. ఈ ఈవెంట్ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన, తమకు ఇష్టమైన ఆహారపదార్థాలను రుచి చూసే అవకాశం ఉంది.

ఈ దివ్యాంగుల కళామేళాను ఫిబ్రవరి 16 వ తేదీ సాయంత్రం 5 గంటలకు కేంద్ర సామాజిక న్యాయం , సాధికారతా శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి సామాజిక న్యాయం, సాధికారతా శాఖ సహాయమంత్రి శ్రీ రామ్దాస్ అథవాలే హాజరవుతారు. దివ్యాంగుల కళా మేళాను ప్రతి ఏడాదీ పెద్ద ఎత్తున నిర్వహించేందుకు దివ్యాంగుల సాధికారతా విభాగం పెద్ద ఎత్తున ప్రణాళికలు రూపొందిస్తోంది. దీనిని ఢిల్లీ , ముంబాయిలకే పరిమితం చేయకుండా దేశంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించనున్నారు.

రైల్ కౌశల్ వికాస్ యోజన కింద 15000మందికి పైగా అభ్యర్థులకు శిక్షణనిచ్చిన భారతీయ రైల్వేలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:రైల్వే ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్స్ (రైల్వే శిక్షణా సంస్థలు)లో యువతకు ప్రవేశ స్థాయి నైపుణ్యాల శిక్షణను అందించి వారిని సాధికారం చేసేందుకు రైల్ కౌశల్ వికాస్ యోజన (ఆర్‌కెవివై) భారతీయ రైల్వేలు నోటిఫై చేసింది. ఆర్‌కెవివై కింద నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమాన్ని సమన్వయం/ నిర్వహణ చేసేందుకు నోడల్ పియుగా వారణాసికి చెందిన బనారస్ లోకో వర్క్స్‌ను నియమించారు. భారతదేశ వ్యాప్తంగా శిక్షణ సెప్టెంబర్, 2021న ప్రారంభమైంది. ఇప్పటివరకూ, 23,181మంది అభ్యర్థులు ఆర్‌కెవివై కింద నమోదు చేసుకోగా, 15 665 మంది అభ్యర్థులు తమ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు.

ఈ పథకం కింద, ఎలక్ట్రీషియన్, వెల్డర్, మెషినిస్ట్, ఫిట్టర్, తదితర పద్ధాలుగు పారిశ్రామికకు ఉపయోగపడే సాంకేతిక విద్యలను ఒకటికన్నా ఎక్కువ రాష్ట్రం/ కేంద్రపాలిత ప్రాంతం సహా భారత రైల్వేలు విస్తరించిన మారుమూల 94 శిక్షణా కేంద్రాలలో శిక్షణను అందించారు. దేశంలో ఏప్రాంతానికి చెందిన అభ్యర్థులు అయినా ఈ శిక్షణలో చేరవచ్చు. ఈ శిక్షణను ఉచితంగా అభ్యర్థులు అందిస్తారు. ఆర్‌కెవివైని పర్యవేక్షించేందుకు ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను అభివృద్ధి చేశారు. ఈ పథకం కింద ఉపాధి కల్పించే నిబంధన లేదు. అయితే, ఈ పథకం భారతదేశంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేందుకు, వ్యవస్థాపకతను పెంచేందుకు వివిధ వృత్తులలో సాంకేతిక శిక్షణను ఇచ్చే నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమం ఈ పథకం.

కన్నా లక్ష్మీ నారాయణ బిజెపిని వీడనున్నారా?

- ముఖ్య అనుచరులతో కన్నా లక్ష్మీ నారాయణ సమావేశం

గుంటూరు ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : బీజేపీ ఏపీ మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ పార్టీ మారనున్నారా? అంటే ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలన్నీ ఔననే చెబుతున్నాయి. గతంలోనూ కన్నా పార్టీ మార్పుపై ఊహాగానాలు వచ్చాయి. ఒకసారి టీడీపీ లోకి వెళ్లనున్నారని.. ఫలానా ప్లేస్ నుంచి పోటీ చేయనున్నారని కూడా టాక్ నడిచింది. ఆ తరువాత జనసేన పార్టీ లోకి వెళ్లనున్నారని కూడా వార్త లొచ్చాయి. కానీ అవేమీ జరగలేదు. కానీ ఈసారి మాత్రం ఆయన పార్టీ మారడం ఫిక్స్ అయినట్లుగానే కనిపిస్తోంది. దీనికి కారణం లేకపోలేదు. ఈ రోజు ముఖ్య అనుచరులతో కన్నా లక్ష్మీ నారాయణ సమావేశం ఏర్పాటు చేశారు. మరికాసేపట్లో ఈ సమావేశం ప్రారంభం కానుంది. ఈ సమావేశం ఆయన నివాసంలోనే జరగనుంది. కన్నా పార్టీ మార్పుపై ఊపందుకుంటున్న ఊహాగానాలకు ఈ సమావేశం మరింత బలం చేకూర్చుతోంది. ఈ నెల 23, 24 తేదీల్లో పార్టీ మారేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. టీడీపీలో కానీ జనసేన పార్టీలోకి కానీ వెళ్లే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఏ పార్టీలో చేరేది ఈ రోజు సమావేశంలో స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని అనుచరులు చెబుతున్నారు. ఇటీవల కన్నా బీజేపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. సోమవారం అమరావతిలో జరిగిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటనలో సైతం ఆయన పాల్గొనలేదు. కాబట్టి పార్టీ మార్పు ఖాయమనే చర్చ జరుగుతోంది. కన్నా అనుచరులు సైతం ఆయన బీజేపీని వీడటం ఖాయమని చెబుతున్నారు.

లోకేష్ యువగళం పాదయాత్రపై పోలీసుల ఉక్కుపాదం

తిరుపతి ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర పై పోలీసులు ఉక్కుపాదం మోపాలని చూస్తున్నారు. లోకేష్ పాదయాత్రకు వెళ్తున్న మార్గంలో టీడీపీ శ్రేణులు కట్టిన జెండాలు బ్యానర్లను పోలీసులు స్వయంగా తొలగించి.. పోలీసు వాహనాల్లో తరలిస్తున్నారు. ఎన్నికల సంఘం నుంచి ఎటువంటి ఉత్తర్వులు లేకుండానే పోలీసులు ఓవరాక్షన్ చేస్తున్నారు. దీనిపై ప్రశ్నించిన టీడీపీ నేతలు, కార్యకర్తలపై పోలీసులు జులుం ప్రదర్శిస్తూ.. కేసులు పెడతాం అంటూ బెదిరిస్తున్నారు.సత్యవేడు నియోజకవర్గం, తిమ్మ సముద్రం, రాగి కుంట, కొత్తూరు, పివి కండ్రిగ గ్రామాల్లో ఏర్పాటు చేసిన జెండాలు, బ్యానర్లు తొలగించి పోలీసు వాహనాల్లో తరలించారు. దీంతో రైతులు పోలీసులను నిలదీశారు. శ్రీకాళహస్తి మొదలు ఎక్కడబడితే అక్కడ బియ్యపు మధు ఫీక్సీలు కట్టి ఉన్నా ఎందుకు తీయలేదు అని రైతులు ప్రశ్నించారు. మొదట వాటిని తీసి ఆ తర్వాత రావాలని.. అప్పుడు తామే స్వచ్ఛందంగా జెండాలను తిస్తామని పోలీసులకు రైతులు చెప్పారు. రైతుల చైతన్యంతో వెనక్కు తగ్గిన పోలీసులు.. జెండాలు తిరిగి వెనక్కి ఇచ్చారు. కాగా డ్రోన్‌తో సహా లోకేష్ పాదయాత్రను వెయ్యి మంది పోలీసులు, 30 వాహనాల్లో 20 మంది ఎస్సైలు, 10 మంది సిఐలు, 6 గురు డీఎస్పీలు అనుసరిస్తున్నారు.కాగా లోకేష్ యువగళం పాదయాత్ర 21వ రోజు గురువారం కొనసాగుతోంది. ఇవాళ తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గంలో పాదయాత్ర ప్రారంభమైంది. రాయపేడులో యువతీయువకులతో లోకేష్ సమావేశం అయ్యారు. అనంతరం పాదయాత్ర ప్రారంభమయింది. ఇప్పటి వరకు 261 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగింది.కాగా లోకేష్ నిన్న 20వ రోజు పాదయాత్రను కీలపూడి విడిది కేంద్రం నుంచి ప్రారంభించారు. వివిధ వర్గాల ప్రజలతో మాట్లాడుతూ తన పాదయాత్రలో ముందుకు వెళ్ళారు. ఈ సందర్భంగా ఎస్సీ సామాజికవర్గం యువతతో లోకేష్ సమావేశమయ్యారు. వారు తమ సమస్యలను యువనేతకు విన్నవించుకున్నారు. చీర, గాజులు ఇచ్చేందుకు వెళ్లిన దళిత మహిళలను దారుణంగా కొట్టారని, కేసులు పెట్టి జైల్లో పెట్టారని లోకేష్ మండిపడ్డారు. రాజధాని విషయంలో జగన్ మళ్ళీ మోసం మొదలుపెట్టారన్నారు. కర్నూలు అమరావతి కి మోసం చేసినట్టే, విశాఖ కు మోసం చేస్తారని అన్నారు. జగన్ దళితుల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. దళితులకు ఇంటి పట్టాలు ఇస్తున్నట్టు చెప్పి తమిళనాడు వారికి ఇస్తున్నారంటూ లోకేష్‌కు దళితులు ఫిర్యాదు చేశారు. కాగా నిన్న 16.6 కిలోమీటర్ల మేర లోకేశ్ నడిచారు.

తుర్కియే, సిరియాలోని భూకంప బాధితుల ప్రాణాలను రక్షించేందుకు వైద్య సాయం అందిస్తున్న కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:భూకంప బాధిత తుర్కియే, సిరియాకు మానవత దృక్పథంతో వైద్య సహాయాన్ని పంపడంలో కేంద్

తీర్థాల జాతరలో భక్తులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు:రామోజీ రమేష్

ఖమ్మం, ఫిబ్రవరి 16: (నేటినిజం ప్రతినిధి): మహాశివరాత్రి సందర్భంగా శ్రీ సంగమేశ్వర స్వామి అలయం తీర్థాల జాతరలో భక్తులకు ఏలాంటి అసౌకర్యం,ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా

కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు ట్రాఫిక్ ఏసీపీ రామోజీ రమేష్ తెలిపారు.పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ లాఅర్డర్ పర్యవేక్షణ లో రూరల్ ఏసీపీ భస్వారెడ్డి ఆధ్వ ర్యంలో పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.తీర్థాల జాతరకు లక్షలాది భక్తులు తరలివచ్చె అవకాశం ఉన్న నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాలుగు మార్గాలలో 131 ఎకారాలలో 36 ప్రాంతాలలో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పథానంగా భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులు దేవాలయం సమీపం(50 అడుగుల దూరం)వరకు అనుమతిస్తారని తెలిపారు.ఆర్టీసీ బస్సులు నడిపే మార్గాలు...ఖమ్మం కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ నుండి వచ్చె ఆర్టీసీ బస్సులు దానవాయిగూడెం, రామన్నపేట, కామంచికల్లు, తీర్థాల వంతెన మీదుగా పార్కింగ్ ప్రాంతాలలో చేరుకుంటాయి. తిరుగు ప్రయాణం ఇదే మార్గంలో ఖమ్మం వెళ్తాయని తెలిపారు.కామంచికల్ వైపు -11

మంగళగూడెం వైపు -06

గోళ్లపాడు వైపు -15

తనగంపాడు వైపు -4 పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇతర వాహనాలలో వచ్చే భక్తులు కోసం ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాలలో పార్కింగ్ చేసి నడిచి దర్శనానికి వెళ్లాలని సూచించారు.భక్తుల వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో వాహనాలు నిలిపాలని సూచించారు.పోలీస్ సిబ్బందితో పాటు ఎన్ సిసి, ఎన్ యస్ యస్,స్కౌట్ వాలాంటరీలను భాగస్వామ్యం చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే నిర్వహకులు ఆలయ స్వాగత ద్వారం మొదలుకొని గర్భాలయం వరకు క్యూలైన్లు, చలువ పందిళ్లు, మంచినీటి సౌకర్యం ఇప్పటికే పూర్తి చేశారని తెలిపారు.స్నానపు ఘాట్, ఇతర ప్రాంతాలలో 20 సీసీ కెమెరాలు, నిరంతర విద్యుత్ కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు, అగ్నిమాపక సిబ్బంది, స్విమర్లు అందుబాటులో ఉండేవిధంగా అధికారులతో సమన్వ యం చేసుకోవటం జరిగిందన్నారు. భక్తుల వాహనాలు ఒవర్ టెక్ చేయకుండా క్యూలో రావాలని సూచించారు. రూరల్ సీఐ శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐలు అంజలి, అశోక్, ఎస్సైలు వెంకటకృష్ణ, రవి పోలీసు బందోబస్తు మరియు ట్రాఫిక్ బందోబస్తు పర్వేక్షిస్తున్నారు.

కాగ్ రిపోర్టుపై సుప్రీం కోర్టుతో విచారణ జరిపించాలి..

-టీపీఎస్ అధ్యక్షురాలు నీరా కిషోర్ డిమాండ్

హైదరాబాద్ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): కాగ్ రిపోర్టుపై సుప్రీం కోర్టుతో విచారణ జరిపించాలని టీపీఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు నీరా కిషోర్ డిమాండ్ చెసారు.నేడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2 లక్షల 90వేల కోట్ల రూపాయల బడ్జెట్‌పై పలు అనుమానాలున్నాయని అన్నారు .2017 నుంచి 2021 వరకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి చేసిన ఖర్చులు సమాచారాన్ని ఇటీవల కంట్రోలర్ ఆడిటర్ జనరల్ ఇచ్చిన నివేదిక ప్రకారం లెక్కలేనంత అవినీతి జరిగినట్లు రుజువులవుతున్నాయని ఆమె అన్నారు. దీనిపై సుప్రీం కోర్టు సిట్టింగ్ లేదా విశ్రాంత జడ్జిచే విచారణ జరిపించాలని నీరా కిషోర్ డిమాండ్ చేశారు. ఈమేరకు తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర రాజన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ శంకర్ నారాయణ, సనాఉల్లాఖాన్, పార్టీ యువ నాయకుడు మన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర నేతలు విజయ్ కె కుమార్, అశోక్ కుమార్, బి. సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లేడీ హార్డింజ్ మెడికల్ కాలేజీ వద్ద 'ఆరోగ్యం కోసం సైకిల్' ర్యాలీ నిర్వహించిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:కేంద్ర ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈరోజు లేడీ హార్డింజ్ మెడికల్ కాలేజీలో 'ఆరోగ్యం కోసం సైకిల్' అనే నినాదంతో సైక్లాథాన్‌ను నిర్వహించింది. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శారీరక, మానసిక సంరక్షణ అవసరం పై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రోత్సహి ంచడంతో పాటు పర్యావరణ అనుకూ లమైన రవాణా వ్యవస్థ అవసరాన్ని ప్రజలకు విస్తరించాలన్న లక్ష్యంతో మంత్రిత్వ శాఖ సైకిల్ ర్యాలీలతో పా టు ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తోంది. సైక్లథాన్, సైకిల్ ర్యాలీ లేదా 'ఆరోగ్యం కోసం సైకిల్' పేరుతో మంత్రిత్వ శాఖ ఈ రోజు మొత్తం 1.56 లక్షల ఆయుష్మాన్ భారత్ ? హెల్త్ అండ్ వెల్ నెస్ కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తోంది. గత ఏడాది నవంబర్‌లో ప్రారంభించిన "స్వస్థ మాన్, స్వస్థ ఘర్" ఏడాది పొడవునా ప్రచారంలో భాగంగా ఈ కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహనను ప్రోత్సహించడం మెరుగువరచడం లక్ష్యంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి.యోగా, జుంబా, టెలి కన్సల్టేషన్, నిశ్చయ్ పోషణ్ అభియాన్, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఔషధాల పంపిణీ, మరియు డ్రగ్ డిస్ట్రిబ్యూషన్, రక్తహీనత పరీక్షలు దేశంలోని అన్ని ఆయుష్మాన్ భారత్ - హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్లలో నిర్వహించడంతో పాటు ప్రతి నెల 14వ తేదీన ఆరోగ్య మేళాలు కూడా నిర్వహిస్తారు.ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమానికి మరింత ప్రచారం కల్పించడానికి సైకిల్ తొక్కడం పట్ల ఉత్సాహం చూపిస్తూ "గ్రీన్ ఎంపీ" అని గుర్తింపు పొందిన కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఆరోగ్యం, ఫిట్‌నెస్ కోసం సైకిల్ తొక్కాలని ప్రజలను సూచించారు. లేడీ హార్డింజ్ మెడికల్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ఆరోగ్యం, శరీర దృఢత్వానికి ప్రాధాన్యత ఇస్తూ శారీరక, మానసిక ఆనందం పొందాలని కోరారు. శారీరక శ్రమ అనేక అంటువ్యాధులు, జీవనశైలి వల్ల సంక్రమించే వ్యాధులను దూరం చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

వాట్సాప్‌లో సరికొత్త ఫీచర్ 'కెప్ట్ మెసేజ్' ఫీచర్

న్యూఢిల్లీ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: చేతిలో స్మార్ట్‌ఫోన్.. అందులో వాట్సాప్.. ఈ రెండూ లేనివారు ఇప్పుడు టార్చిలైటు వేసి వెతికినా కనిపించరు. ఈ ఇన్‌స్టెంట్ మెసేజింగ్ యాప్‌ను వాట్సాప్(తరచూ అప్‌డేట్ చేస్తూ సరికొత్త ఫీచర్లను జోడిస్తోంది. ఇప్పుడు 'కెప్ట్ మెసేజెస్' పేరుతో మరో నయా ఫీచర్‌ను తీసుకొచ్చింది.'డబ్ల్యూఏబీటా ఇన్ఫో'ప్రకా రం.. కొన్ని నిర్దిష్ట సందేశాలు డిసప్పియర్ కాకుండా ఉండడంతోపాటు గ్రూప్ చాట్‌లోని ప్రతి ఒక్కరికీ, ఎప్పటికీ అవి కనిపించాలనుకునే వారికి ఈ 'కెప్ట్ మెసేజ్' ఫీచర్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇందులోని చాట్‌లు డిసప్పియర్ సమయం ముగిసినా డిలీట్ కావు. అయితే, ఈ మెసేజ్‌లపై గ్రూపు సభ్యులందరికీ నియంత్రణ ఉంటుంది. ఎవరైనా, ఎప్పుడైనా వీటిని డిలీట్ చేయవచ్చు. చాట్ ఇన్‌ఫోలో 'కెప్టె మెసెజెస్' కనిపిస్తుంది. ఇందులో ఎవరైనా డిసప్పియరింగ్ మెసేజ్‌ను ఉంచినప్పుడు, గడువు ముగిసినా ఆ మెసేజ్ డిలీట్ కాదు. భవిష్యత్తులో ఈ సందేశాలను చూడాలనుకున్నప్పుడు 'కెప్ట్ మెసెజెస్' ఫీచర్ ఉపయోగపడుతుంది.

'స్టార్డ్ మెసేజెస్' అవుట్

ఈ కొత్త ఫీచర్ అందుబాటులోకి వచ్చాక.. డిసప్పియరింగ్ చాట్‌లలో మెసేజ్‌లను స్టార్డ్ మెసేజ్‌లుగా సెలక్ట్ చేసే ఆప్షన్‌ను వాట్సాప్ నిలిపివేస్తుంది. కెప్టె మెసెజెస్ ఫీచర్ వస్తే ఇక దానితో పని ఉండదు కాబట్టి 'స్టార్డ్ మెసేజెస్' ఫీచర్‌ను తొలగిస్తుంది. ఈ సరికొత్త ఫీచర్ అందుబాటులో ఉందో, లేదో తెలుసుకునేందుకు గ్రూప్ చాట్‌ను ఓపెన్ చేసి గ్రూప్ నేమ్‌పై ట్యాప్ చేస్తే 'కెప్ట్ మై మెసేజెస్' సెక్షన్ కనిపిస్తుంది. అక్కడ గ్రూప్ సభ్యులు సేవ్ చేసిన మెసేజ్‌లు ఎవరూ డిలీట్ చేయనంత వరకు కనిపిస్తాయి.

ప్రస్తుతం ఎవరికి?

కెప్ట్ మెసెజెస్ సెక్షన్ ప్రస్తుతం ఎంపిక చేసిన బీటా టెస్టర్లకు మాత్రమే అందుబాటులో ఉంది. అంటే వాట్సాప్ బిజినెస్ లేటెస్ట్ వెర్షన్ (ల2.23.4.10)కు అప్‌గ్రేడ్ అయిన వారికే ఈ ఫీచర్ ప్రస్తుతానికి అందుబాటులో ఉంది. త్వరలోనే కొత్త యూజర్లకు కూడా అందుబాటులోకి రానుంది. కాబట్టి ఈ ఫీచర్ కనిపించేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉంది.ట్రాన్స్‌క్రిప్షన్ ఫీచర్‌ను తీసుకురాబోతున్నట్టు వాట్సాప్ ఇటీవల హింట్ ఇచ్చింది. పెద్ద ఆడియో మెసేజ్‌లను ఇది టెక్స్ట్ మెసేజ్‌గా కన్వర్ట్ చేస్తుంది. అలాగే స్టేటస్‌లో ఎమోజీ రియాక్షన్ ఫీచర్, ప్రైవేట్ ఆడియన్స్ వంటి ఫీచర్లను కూడా వాట్సాప్ తీసుకొచ్చింది

ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుర్తింపు రద్దుపై హైకోర్టు స్టే

అమరావతి ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: జగన్ ప్రభుత్వాని కి హైకోర్టు లో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుర్తింపు రద్దుపై హైకోర్టు స్టే ఇచ్చింది. చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. ఇటీవల ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘం నేతలు గవర్నర్ వద్దకు వెళ్లిన విషయం తెలిసిందే. తమకు 1వ తేదీన జీతాలు ఇవ్వాలని, రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ గవర్నర్‌కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం రాజ్‌భవన్ ముందు వారంతా మీడియాతో మాట్లాడారు.అయితే రాజ్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడటం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని, అదే విధంగా సంఘం గుర్తింపు ఇచ్చే సమయంలో నిబంధనలు ఉన్నాయంటూ సూర్యనారాయణ కు ప్రభుత్వం షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఈ షోకాజ్ నోటీసులను సూర్యనారాయణ హైకోర్టు లో సవాల్ చేశారు. దీనిపై హైకోర్టులో గతంలో వాదనలు కూడా జరిగాయి. ఈ పిటిషన్‌ను న్యాయవాది ఉమేష్ చంద్ర ఫైల్ చేయగా... ఆయనతో పాటు సీనియర్ న్యాయవాది వైవీ రవి ప్రకాష్ వాదనలు వినిపించారు. వాదనల అనంతరం ధర్మాసనం ఈరోజు... ప్రభుత్వం జారీ చేసిన షోకాజ్ నోటీసులపై స్టే విధించింది. దాంతో పాటు ప్రాథమిక హక్కులను మీరు ఎలా కాదంటారని ప్రశ్నించింది. నోటీసులపై స్టే విధిస్తూ.. ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు నిర్ణయంతో ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. 6

మొఘలు సామ్రాజ్య పతనం..స్వతంత్ర్య రాజ్యాలను నెలకొల్పిన సామంతులు

హైదరాబాద్ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మొఘలు సామ్రాజ్య పతన దశలో.. సామంతులంతా మొఘలులకు గవర్నర్లుగా పనిచేసిన వారు తావే సవాబులమని ప్రకటించుకున్నారు.

అలా దక్కన్‌కు గవర్నర్‌గా పనిచేసిన అసఫ్‌జాహీ బిరుదాంకితుడు ఉల్ ముల్క్ 1724లో హైదరాబాద్ రాజ్యాన్ని స్థాపించారు. అపూర్వమైన వనరులు, భూములు ఉన్న ఈ ప్రాంతంలో.. సాలార్జంగ్-1 సంస్కరణలతో అభివృద్ధి పరుగులు పెట్టింది. నిజాం సామ్రాజ్యం దేదీప్యమానంగా వెలిగింది. 1948లో భారత్‌లో విలీనమయ్యేదాకా.. హైదరాబాద్‌లో రైల్వేలు, రోడ్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, పరిశ్రమలు, తంతి-తపాలా, టెలిఫోన్.. ఇలా ఎన్నెన్నో అభివృద్ధి పనులతో ఆర్థికంగా ముందుకు సాగింది. అంతటి ఘనతను సాధించిన ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్.. ఆ తర్వాత రాజభరణాలతో కాలం గడిపాడు. రాజభరణాల రద్దు తర్వాత నిజాం వంశం ప్రభ కోల్పోతూ వచ్చింది. ఇప్పుడు వారసుల మధ్య ఆదిపత్య పోరు ప్రారంభమైంది.

8వ నిజాం మరణం తర్వాత ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ తన వారసత్వాన్ని కొడుకులకు కాకుండా.. మనవడు నవాబ్ మీర్ బర్కత్ అలీ ఖాన్ వాలాషన్ ముకర్రం జా బహదూర్‌కు అప్పగించారు. 1967 ఏప్రిల్ 6న ఆయన చౌమొహల్లా ప్యాలెస్‌లో ఎనిమిదో నిజాంగా బాధ్యతలు స్వీకరించారు. రూ. 25 వేల సంపద ఉన్న ముకర్రంజా.. క్రమంగా తన ఆస్తులను కోల్పోతూ.. చివరి దశలో తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో ఓ రెండుపడకల అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌లో జీవనం గడిపారు. గత నెల 15న ఆయన మరణించారు. తెలంగాణ ప్రభుత్వం ఆయన అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో హైదరాబాద్‌లో నిర్వహించింది. ముకర్రంజా మరణంతో.. నిజాం కుటుంబంలో వారసత్వ పోరు ప్రారంభమైంది. తొమ్మిదో నిజాం ఎంపికపై విభేదాలు మొదలయ్యాయి.

ఘనంగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హైదరాక్బాద్ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హిమాయత్ నగర్ లోని లిబర్టీ ప్లాజాలో ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ (ఐపిసి)నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివలేంక నాగ ఉదయలక్ష్మి హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె ఐపిసి ప్రధాన అంశాలైన పంచ సూత్రాల గురించి వివరించారు.వీటిని కార్య కర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ముఖ్య ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి,. పార్టీ జాతీయ కార్యదర్శి నజీర్ పాషా ,నేషనల్ సెక్రటరీ వేల్పూరి శ్రీనివాస్, విటోబా, జాతీయ కార్యదర్శి వోహాన్ గాంధీ, మహాలక్ష్మి, అరుణ ,క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి నవీన్ శ్రీనివాస్, నల్లగొండ జిల్లా ఇన్చార్జి మునుగోడు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

యుకె ప్రతినిధి బృందంతో సమావేశమైన రక్షణ కార్యదర్శి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:యుకె రక్షణశాఖ (రక్షణ సేకరణ) మంత్రి అలెక్స్ చాక్‌తో రక్షణ కార్యదర్శి శ్రీ గిరిధర్ అరమనే ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించారు. గౌరవనీయ ప్రధాన మంత్రి 13 ఫిబ్రవరి 2023న ప్రారంభించిన ఎయిరో ఇండియా 2023 సందర్భంగా ఈ సమావేశాన్ని నిర్వహించారు.

సంభావ్య రక్షణ పారిశ్రామిక సహకారంలో అవకాశాలు సహా అనేక ప్రస్తుత, భవిష్యత్ రక్షణ సహకార అంశాల గురించి చర్చించారు. భారత్‌కు బ్రిటిష్ హైకమిషనర్ అలెక్స్ ఎల్లిస్ యుకె మంత్రి వెంట ఉన్నారు.

డిజిటల్ ఎకానమీలో డిజిటల్ పబ్లిక్‌స్ట్రక్చర్ (డీపీఐ), సైబర్ సెక్యూరిటీపై ప్రాధాన్య రంగాల గురించి చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:మొదటి డిజిటల్ ఎకానమీ వర్కింగ్ గ్రూప్ (డిఇడబ్ల్యూజి) సమావేశం రెండవ రోజు కూడా జి 20 సభ్యులు, నాలెడ్జ్ భాగస్వాములు 8 అతిథి దేశాల చురుకైన భాగస్వామ్యంతో ముమ్మరం గా కొనసాగింది, డిజిటల్ పబ్లిక్‌స్ట్రక్చర్ (డీపీఐ), డిజిటల్ ఎకానమీలో సైబర్ సెక్యూరిటీ అనే రెండు కీలక ప్రాధాన్య రంగాలపై చర్చించారు.

ఎంఈఐటీవై జాయింట్ సెక్రటరీ, కో-చైర్మన్ శ్రీ సుశీల్ పాల్ స్వాగతో పన్యాసంతో రెండవరోజు సమావేశం ప్రారంభమైంది. అనంతరం ఎంఈఐ టీవై కార్యదర్శి, డీఈడబ్ల్యూజీ చైర్మన్ శ్రీ అల్కేష్ కుమార్ శర్మ ప్రారంభోపన్యాసం చేసి, చర్చలకు అజెండాను నిర్దేశించారు. సాంకేతిక పరిజ్ఞానం ప్రయోజనాలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చూడటమే లక్ష్యమని ఆయన ఉ ద్ఘాటించారు.

డిజిటల్ ట్రాన్స్ఫార్మేషన్ కు డిజిటల్ పబ్లిక్‌స్ట్రక్చర్ కీలకం. డిజిటల్ ఎకానమీ స్థితిస్థాపకత , సైబర్ భద్రత అత్యంత ముఖ్యమైనవని, అసమానత అంతరాన్ని పూడ్చడానికి , భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న శ్రామిక శక్తిని సృష్టించడానికి డిజిటల్ నైపుణ్యం ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు.

ట్రోయికా సభ్యదేశాలైన ఇండోనేషియా, బ్రెజిల్ కూడా ఈ సమావేశంలో ప్రసంగించి భారత్ జీ20 ఎజెండాకు మద్దతు తెలిపా యి.భారతదేశ జి 20 షెర్పా శ్రీ అమితాబ్ కాంత్ ముఖ్యోపన్యాసం చేశారు, ఆయన చేరిక, సామాజిక సేవల పంపిణీ, డిజిటల్ స్పేస్ లో గుత్తాధిపత్యాన్ని నిరోధించడం భద్రత, గోప్యత , పాలన పరంగా డిపిఐ సాధించిన విజయాల గురించి సుదీర్ఘంగా మాట్లాడారు. ఆధార్, మోసిపే, కోవిన్, డిజిలాకర్, ఉమాంగ్, డీఈవీఏ, ఓఎన్డీసీ, యూలిప్ వంటి భారతీయ డీపీఐల పూర్తి వివరాలను పంచుకున్నారు. డిపిఐని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా, భారతదేశం 40 సంవత్సరాల అభివృద్ధి , పురోగతిని అధిగమించింది, ఇది 47 సంవత్సరాలలో సాధించబడుతుందని ఆశించబడింది. ఏ దేశమైనా ఇప్పటికే అభివృద్ధి చేసిన డీపీఐలను ఉ పయోగించుకోవచ్చు.

రోజంతా, జి 20 సభ్యులు, కీలక విజ్ఞాన భాగస్వాములు , అతిథి దేశాల నుండి అంతర్దృష్టితో కూడిన ప్రదర్శనలు జోక్యాలు జరిగాయి. తుర్కియేలో భూకంప బాధితులకు సంతాపం తెలిపేందుకు ప్రతినిధులు కాసేపు సమయం తీసుకున్నారు.

3800కిమీ దాటిన వైఎస్ షర్మిల ప్రజా ప్రస్థానం పాద యాత్ర

-పెద్ద వంగర మండలం అవుతాపూర్ గ్రామంలో వైయస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించిన వైఎస్ షర్మిల

-వైయస్సార్ విగ్రహ ఏర్పాటును బిఆర్ఎస్ నేతలు అడ్డుకొనే ప్రయత్నం.

మహబూబాబాద్, ఫిబ్రవరి 16:(నేటినిజం ప్రతినిధి): పెద్ద వంగర మండలం అవుతాపూర్ గ్రామంలో వైయస్సార్ విగ్రహాన్ని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆవిష్కరించారు. వైయస్సార్ విగ్రహ ఏర్పాటును ఔతాపురం గ్రామంలో బిఆర్ఎస్ నేతలు అడ్డుకొనే ప్రయత్నం చేసిన ఇక్కడ గ్రామ మహిళలు ఎదురు తిరిగి దగ్గరుండి వైఎస్సార్ విగ్రహాన్ని కట్టించారు

చలిమంటలు వేసుకొని మరి ,రాత్రి అంతా కాపలా వుండి విగ్రహాన్ని కట్టించారు.వైఎస్సార్ బిడ్డ ఇందుకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతుందని అన్నారు.

వైఎస్ షర్మిల ప్రజా ప్రస్థానం పాద యాత్ర 3800కిమీ దాటిన సంధర్భంగా ఆమె మాట్లాడుతూతెలంగాణ లో అడుగడుగునా సమస్యలు ఉన్నాయని,పాదయాత్ర లో ప్రతి అడుగు సమస్యల వలయమే అని తప్ప ఏదీ లేదన్నారు.

కేసీఆర్ పాలన అద్భుతం అని గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు.కేసీఆర్ పథకాలు అందరికీ అందుతున్నాయని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు తప్ప అంతా శూన్యం అన్నారు.మహిళలను ఆర్థిక అభివృద్ధి చేశారట..రైతులను కోటీశ్వరులు చేశారట,40 వేలు ఇచ్చే రైతు సబ్సిడీ పథకాలను బంద్ పెట్టి 5 వేలు ఇస్తే కోటీశ్వరులు అవుతారా అని ఎద్దేవా చేశారు.

రైతులు కోటీశ్వరులు అయితే ఎందుకు 8 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని అన్నారు.లక్షా 91 వేల ఉద్యోగాలు కళ్ళ ముందు ఖాళీలు ఉంటే ,ఇప్పటికీ ఇచ్చింది 43 వేల ఉద్యోగాలు మాత్రమే,ఈ ఉద్యోగాలు ఎప్పటికీ వస్తయో తెలియదు అని అన్నారు.బంగారు తెలంగాణ కేసీఆర్ కుటుంభానికి అయ్యింది,ఇక్కడ ఉన్న మీ మంత్రికి అయ్యింది బంగారు తెలంగాణ తప్ప ఎవరికి బంగారు తెలంగాణ కాలేదు ఇప్పటికైనా ప్రజలు మేల్కొనాలి ఆలోచించి ఓటెయ్యాలి అని అన్నారు.

కేసీఆర్ కి మళ్ళీ ఓట్లు వేస్తే తెలంగాణ గుల్ల అవుతుంది

కేసీఆర్ కి కేవలం ఓట్ల తో పని అందుకే కేసీఆర్ పాలన పోవాలి. వైఎస్సార్ సంక్షేమ పాలన రావాలి అని ప్రజలను కోరారు.

ఎయిరో ఇండియా -2023 సందర్భంగా ఒఇఎంల సిఇఒలతో సమావేశమైన శ్రీ రాజ్‌నాథ్ సింగ్

రక్షణమంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చ రర్స్ (ఒఇఎం - ప్రాథమిక ఉపకరణ ఉత్పత్తి దారులు) సిఇఒలతో14వ ఎయిరో ఇండియా సందర్భంగా 14 ఫిబ్రవరి, 2023న సమావేశమ య్యారు. ఈ సంభాషణ సందర్భంగా అంతర్జాతీయ రక్షణ పరిశ్రమకు భారతదేశం పోటీ భూమి ధర ఖర్చులను, నైపుణ్యం కలిగిన మానవ పెట్టుబడి, శక్తివంతమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ, అంతర్జాతీయ రక్షణ పరిశ్రమకు భారీ దేశీయ రక్షణ మార్కెట్ వంటి చెప్పుకోదగిన ప్రయో జనాలను భారత్ అందిస్తుం దని ఆయ న పట్టి చూపారు. ప్రపం చవ్యాప్తంగా ఉన్న రక్షణ తయారీ కంపె నీలు భారత దేశ వృద్ధి కథలో భాగం కావడానికి ఇది అందరికీ విజయాన్ని ఇచ్చే పరిస్థితిగా ఆయన అభివర్ణిం చారు.

కీలకమైన రంగంలో స్వయం సమృద్ధిని సాధించడంతో పాటుగా, మా ప్రజలకు ఉపాధి కల్పించడం అన్న రెండు లక్ష్యాలను రక్షణ ఉత్పత్తి సాధిస్తోందంటూ శ్రీ రాజ్‌నాథ్ సింగ్ భారత రక్షణ రంగ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. రక్షణ పారిశ్రామిక కారిడార్లకు పెట్టుబడుల కోసం ఉత్తర్‌ప్రదేశ్, తమిళనాడు రాష్ట్ర ప్రభు త్వాలు ఇస్తున్న ప్రేరకాల గురించి, భారతదేశంలో రక్షణ ఉత్పత్తిలో ఎఫ్‌డిఐలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ విధానాలు, భాగస్వాముల ప్రయోజనాలను పరిరక్షించేందుకు బలమైన న్యాయవ్యవస్థ, వ్యాపారం చేయడాన్ని మరింత సులభతరం చేయడం కోసం చేస్తున్న యత్నాల గురించి ఆయన ప్రస్తావించారు.

సహ అభివృద్ధి, సహ ఉత్పత్తి, సరఫరాలంకెలను ఏకం చేయడం, జాయింట్ వెంచర్లు, ఇలా భారతదేశం లో ఉత్పత్తిని ప్రారంభించి ప్రపంచానికి తయారుచేసేందుకు అవకాశాలున్నా యని ఆయన అన్నారు. భారతీయ రక్షణ ఉత్పత్తిలో అంతర్జాతీయ పెట్టుబడులకు సౌకర్యం కల్పించేందుకు సిఇఒలు తమ సూచనలను చేశారు. ప్రైవేటు పరిశ్రమలకు నియంత్రణా అడ్డంకులను తొలగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రక్షణ మంత్రి హామీ ఇచ్చారు.

జనరల్ అటామిక్స్, శాఫ్రాన్, బోయింగ్, ఎంబ్రీర్, రఫేల్ అడ్వాన్స్‌డ్ సిస్టంస్ సిఇఒలు, సీనియర్ మేనేజ్‌మెంట్ ఈ ముఖాముఖి సమావేశానికి హాజరయ్యారు.

ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు : వీసీ సజ్జనార్

వరంగల్, ఫిబ్రవరి 16: టీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ గురువారం వరంగల్ పర్యటనకు విచ్చేశారు. ఆర్టీసీకి ఆర్థిక పరిపుష్టిని తీసుకురావడంతో పాటు నష్టాలను అధిగమించడంపై విసి సజ్జనార్ ఫోకస్ చేసిన మేరకు జిల్లా పర్యటనలు చేస్తున్నారు. వరంగల్ రీజియన్ ను లాభాల బాట పట్టించేంద

అదానీకి కొత్త చిక్కులు.. రంగంలోకి సీబీఐ.. ఈడీ?

న్యూ డిల్లీ ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అదానీ సంపద హిండెన్ బర్గ్ నివేదికకు ఒకలా.. ఆ తర్వాత ఒకలా మారింది. కరోనా కాలంలోనూ అదానీ గ్రూప్ సంస్థల వేలాది కోట్లు ఆర్జించాయి. అన్ని రంగాలు దెబ్బతిన్న అదానీ వ్యాపారం మాత్రం ఏమాత్రం చెక్కు చెదరలేదు. దీంతో అదానీ కంపెనీ షేర్ల విలువకు రెక్కలొచ్చాయి. దీంతో అదానీ సంపద అమాంతం పెరిగి పోయిన సంగతి తెల్సిందే.అయితే న్యూయార్క్ కు చెందిన హిండెన్ బర్గ్ సంస్థ అదానీ గ్రూప్ వ్యాపారాల్లో భారీగా అవకతవకలు జరిగాయని తన నివేదికలో పేర్కొంది. అదానీ వ్యాపారం గాలిమేడలనీ ఆ సంస్థ ప్రకటించిన తర్వాతి నుంచి సీన్ రివర్స్ అయింది. అదానీ షేర్స్ కనిష్టానికి పడిపోయాయి. ఈక్రమంలోనే హిండెన్ బర్గ్ రిపోర్టుపై అదానీ సంస్థలు ఎదురుదాడికి దిగి విమర్శలు గుప్పించాయి.దీంతో ఇరువర్గాల మధ్య వాడివేడి మాటలయుద్ధం జరిగింది. ఇక అదానీ గ్రూప్ సంస్థ షేర్ల పతనాన్ని కట్టడి చేసేందుకు అన్ని చర్యలు చేపట్టిన ఫలితం లేకుండా పోయింది. దీంతో వేల కోట్ల సంపద ఆవిరైపోయింది. కొద్ది రోజుల వ్యవధిలో ప్రపంచ ధనవంతుల జాబితాలో టాప్ ప్లేసులో ఉన్న గౌతమ్ అదానీ టాప్ 20లోని సైతం దిగజారిపోయారు. అంతేకాకుండా అదానీ ప్రతిష్ట సైతం మసక బారుతూ వస్తుంది. అదానీ గ్రూప్ లోని అవకతవకలపై విచారణ జరపాలంటూ పార్లమెంటులో కాంగ్రెస్ సహా విపక్షాలు పట్టుబట్టగా కొందరు సుప్రీం తలుపుతట్టారు. అదానీ గ్రూప్ పై దర్యాప్తుకు ఆదేశించాలని కాంగ్రెస్ నేత జయ ఠాకూర్ సుప్రీంలో పిటిషన్ వేయగా విచారణకు స్వీకరించింది. ఎల్లుండి దీనిపై విచారణ చేపడతామని స్పష్టం చేసింది.కాగా ఇప్పటికే పార్లమెంటులో జేపీసీ కోసం విపక్షాలు కేంద్రంపై ఒత్తిడి పెంచుతున్నారు. ఈ నేపథ్యంలో ధర్మాసనం నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. అదానీ గ్రూప్ పై వచ్చిన తీవ్ర ఆరోపణలపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాలని కాంగ్రెస్ నేత డాక్టర్ జయా ఠాకూర్ కోరగా సీజేఐ డీవై చంద్రచూడ్ తొలుత ఫిబ్రవరి 24 విచారిస్తామని వెల్లడించారు.అయితే ఇప్పటికే ఈ ఘటనపై రెండు పిటిషన్లు దాఖలయ్యాయని వీటి విచారణ ఫిబ్రవరి 17న ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది సీజే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఈ పిటిషన్లతో కలిసి దీనిని కూడా అదే రోజు విచారిస్తామని సీజేఐ తెలిపారు. కాగా అదానీ గ్రూపులో ఎల్ఐసి.. ఎస్బిఐ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు పెట్టుబడులు పెట్టడంపై విచారణ చేయాలని పిటిషన్లు కోరుతున్నారు.బహిరంగ మార్కెట్లో అదానీ షేర్ విలువ రూ. 1800లు ఉండగా ఈ రెండు సంస్థలు మాత్రం రూ.3200 చెల్లించి ఒక్కో షేర్ కొనుగోలు చేయడాన్ని వారు ప్రశ్నించారు. గౌతమ్ అదానీ.. ఆయన అనుచరులు వేల కోట్ల ప్రజా ధనాన్ని స్వాహా చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సీబీఐ.. ఈడీ.. సెబీ.. ఆర్బీఐ సంస్థలతో దర్యాప్తుకు ఆదేశించాలని పిటిషన్ తరుపు న్యాయవాది కోరారు.

నైపుణ్యాభివృద్ధి ద్వారా గ్రామీణ మహిళలకు సాధికారత

హైదరాబాద్, ఫిబ్రవరి 16:భారతదేశంలో అత్యధిక జనాభా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. గ్రామీణ భారతదేశంలోని మహిళలు అనేక రకాల వృత్తులలో ఎక్కువగా పాల్గొంటున్నారు మరియు గ్రామీణాభివృద్ధి దిశలో గణనీయమైన పురోగతి సాధించబడింది. అయినప్పటికీ, గ్రామీణ భారతదేశంలోని మహిళల పరిస్థితిని తగ్గించడానికి ఇంకా చాలా చేయవచ్చు.

శ్రామిక శక్తిలో మహిళలు గణనీయమైన శాతం ఉన్నప్పటికీ, మొత్తం శ్రామిక శక్తిలో శ్రామిక మహిళల నిష్పత్తి తగ్గుతోందని తాజా అధ్యయనం చెబుతోంది. 2021 నాటికి, భారతదేశంలో 15 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న స్త్రీలలో కేవలం 19% మంది మాత్రమే ఉపాధి పొందుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి, 70% మంది పురుషులు ఉన్నారు. రూరల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్కిల్ ఎంపవర్మెంట్ (ఖీఎీఇ) ఈ గ్యాప్‌కు అనేక కారణాలను పేర్కొంది.

వ్యక్తిగత సవాళ్లు: గ్రామీణ మహిళలకు పెద్ద సవాలు ఏమిటంటే, వారికి విద్య అందుబాటులో లేకపోవడమే. మరియు తల్లిదండ్రులు వారిని పాఠశాలలు/కళాశాలలకు పంపడానికి ఇష్టపడకపోవడం వల్ల కాదు. సురక్షితమైన రవాణా మరియు తగినంత పారిశుద్ధ్యం మరియు ఇతర సౌకర్యాల కోసం పాఠశాల బస్సులను కలిగి ఉన్న మెట్రోపాలిటన్ ప్రాంతాల వలె కాకుండా, నమీవంలో పాఠశాలలు/కళాశాలలు లేకపోవడం, సరిపోని మరియు శుభ్రమైన టాయిలెట్ సౌకర్యాలు మరియు అసురక్షిత రవాణా విధానం కారణంగా ఇది జరిగింది. ఇంట్లో ఆర్థిక ఇబ్బందుల కారణంగా పట్టణ ప్రాంతాలకు ఇంటి పనివారిగా పనికి పంపడం వల్ల చాలాసార్లు యువతులకు విద్య కూడా నిరాకరించబడింది.

సామాజిక సవాళ్లు: సాంస్కృతిక మరియు సామాజిక నిషేధాలు మరియు పక్షపాతాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లోని యువతులు కూడా విద్యను తిరస్కరించారు. నేటికీ గ్రామీణ వర్గాల కుటుంబాలు తమ అబ్బాయిలను పాఠశాలలకు మరియు కళాశాలలకు పంపడానికి ఇష్టపడుతున్నాయి, ఎందుకంటే అబ్బాయిలు కుటుంబానికి అన్నదాతలుగా చూస్తున్నారు. ఆడపిల్లలను ఇప్పటికీ భారంగానే చూస్తూ తొందరగా పెళ్లిళ్లు చేస్తున్నారు. ఇక్కడ మరో సవాలు ఏమిటంటే అమ్మాయిలపై విధించిన సమయ పరిమితులు. వారు సాయంత్రం బయటకు వెళ్ళడానికి చాలా అరుదుగా అనుమతించబడతారు మరియు ఒంటరిగా బయటకు వెళ్లడం ఎన్నటికీ ఎంపిక కాదు. అందువల్ల, యువతులను స్వతంత్రంగా మరియు స్వయం సమృద్ధిగా మార్చడంపై దృష్టి పెట్టడం లేదు.

ఆర్థిక సవాళ్లు: స్త్రీలను స్వతంత్రులను చేయడంపై దృష్టి సారించనందున, డబ్బు గురించి తెలుసుకోవడానికి లేదా నిర్వహించడానికి వారికి ఎప్పుడూ అవకాశం ఉండదు. గ్రామీణ మహిళలు పెళ్లి కాకముందు ఆర్థికంగా తల్లిదండ్రులపై, పెళ్లయ్యాక భర్తపై ఆధారపడుతున్నారు. దీనర్థం వారు నిర్ణయాలు తీసుకోలేరు మరియు వారి కోసం నిలబడలేరు, ముఖ్యంగా గృహహింస కేసుల్లో.

స్కిల్ డెవలప్‌మెంట్ మహిళలను ఎలా శక్తివంతం చేస్తుంది?

ఈరోజు నైపుణ్యాభివృద్ధి సంస్థలు ప్రభుత్వంతో కలిసి కార్యక్రమాలను రూపొందించడానికి మరియు శిక్షణను అందించడానికి మహిళలకు స్వయం ఉపాధి మరియు స్వతంత్రంగా మారడంలో సహాయపడతాయి. గ్రామీణ మహిళల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ శిక్షణా కోర్సులు ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, మహిళలు ఎక్కువ దూరం ప్రయాణించాల్సిన అవసరం లేకుండా సమీపంలోని ప్రదేశాలలో ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

19 ఫిబ్రవరి చత్రపతి శివాజీ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలి

హైదరాబాద్ ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);హైదరాబాద్ ఫిబ్రవరి చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి 19 ఫిబ్రవరి ని జాతీయ సెలవు దినం గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలి మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి శివసేన పార్టీ డిమాండ్ చేసింది.కాచిగూడ లో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను ప్రారంభించడం జరిగింది 19 ఫిబ్రవరి నాడు జయంతి ఉత్సవాలు కాబట్టి నేటి నుంచి ప్రారంభించాము పీఎం మోడీ జి వెంటనే శివాజీ మహారాజ్ జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని మరియు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మరియు తెలంగాణ ప్రభుత్వం కూడా అధికారిగా నిర్వహించాలి భారతదేశాన్ని ప్రపంచ దేశాలకు గొప్పగా చాటి చెప్పిన ఆదర్శంగా నిలిచిన భారతమాత సేవకుడు శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి 19 ఫిబ్రవరి జాతీయ సెలవు దినముగా ప్రకటించాలని శివసేన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ , యువసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌట్ గణేష్ లు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో అనరావు నాగనాథ్ చంద్రకాంత్ ప్రతాపరెడ్డి అవినాష్ బాలాజీ త్రిభుంగక్ కాబ్రా మధుకర్ మహాదేవ్ మారుతీ కిషన్ సచిన్ లక్ష్మాన్ తదితరులు పాల్గొన్నారు

వాషింగ్ మెషీన్‌లో పడిపోయిన ఏడాదిన్నర కొడుకు...

న్యూ డిల్లీ ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఢిల్లీలో ఓ మహిళ తన ఇంట్లో టాప్ లోడింగ్ వాషింగ్ మెషీన్ బట్టలు వేసింది. ఆమె వేరే పని కోసం పక్క గదిలోకి వెళ్ళింది. ఆ సమయం లో ఒకటిన్న సంవత్సరం పిల్లాడి గురించి అంతగా ఆలోచించలేదు. ఆ తరువాత పిల్లాడి అల్లరి వినిపించడం లేదేంటని పిల్లాడికోసం ఇల్లంతా వెతికింది కానీ ఎక్కడా పిల్లాడు కనిపించలేదు. దీంతో కంగారుగా వాషింగ్ మెషిన్ ఉన్న గదిలోకి వెళ్ళి చూసింది. వాషింగ్ మెషీన్లో సోప్ నీళ్ళలో పిల్లాడు కనిపించాడు. వెంటనే బాబును బయటకు తీసి హాస్పిటల్ కు తీసుకెళ్ళారు.ఢిల్లీలోని ఫోర్టీస్ హాస్పిటల్ కు పిల్లాడిని తీసుకెళ్ళిన సమయంలో పిల్లాడి శరీరం నీలం రంగులోకి మారిపోయి, హార్ట్ బీట్ ఆగిపోయిందట. అలాంటి పరిస్థితిలో పిల్లాడిని చూసి హాస్పిటల్ వారు కూడా ఆందోళనకు గురయ్యారు. బాబుకు ట్రీట్మెంట్ ఇవ్వడం ప్రారంభించారు. రెండురోజుల పాటు ఆ బాబు కోమాలో ఉన్నాడట. శరీరంలో చాలా అవయవాలు పనిచేయకుండా పోయాయట. ఆ తరువాత డాక్టర్లు యాంటీబయోటిక్స్, ఫ్లూయిడ్స్ ఎక్కించి పిల్లాడిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. రెండురోజుల పాటు వెంటిలేటర్ మీద ఉన్నాడు ఆ పిల్లాడు. తరువాత కోమాలో నుండి బయటకు రావడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. వారం రోజుల పాటు ఐసీయూ లో ఉంచారు. ఆ తరువాత నార్మల్ వార్డుకు మార్చారు. ఇప్పుడు బాబు పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. ఇంత పెద్ద ప్రమాదం జరిగినా బాబు కోలుకోవడం వండర్ అని అంటున్నారు డాక్టర్లు. వాషింగ్ మెషీన్ దగ్గర చైర్ ఉందని అది ఎక్కి కూర్చోవడానికి ప్రయత్నం చేసినపుడు బాబు వాషింగ్ మెషిన్ లో పడిపోయి ఉండచ్చని బాబు తల్లి తెలిపింది. ఏది ఏమైనా పిల్లాడు బ్రతికాడు, ఇకమీద పిల్లల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండడం అవసరం అంటున్నారు నెటిజన్లు.

ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావుకు ఊరట

న్యూఢిల్లీ ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్),: సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు కు ఊరట లభించింది. ఏబీ వెంకటేశ్వరరావును డిస్మిస్ చేయాలన్న ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తిని తోసిపుచ్చింది. అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవచ్చని కేంద్ర హోంశాఖ సూచించింది. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కేంద్ర హోంశాఖ లేఖ రాసింది. చర్యల్లో భాగంగా వెంకటేశ్వరరావు ఇంక్రిమెంట్లు రద్దు చేసే అవకాశం ఉంది. ఏపీ ప్రభుత్వ చర్యలను క్యాట్‌లో ఏబీ వెంకటేశ్వరరావు సవాల్ చేయనున్నారు.కాగా ఏబీ వెంకటేశ్వరరావు ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. భద్రత పరికరాల కొనుగోలు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ గతేడాది పిటిషన్ వేశారు. అయితే ఈ పిటిషన్‌పై విచారణ నుంచి హైకోర్టు జడ్జి జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు తప్పుకున్నారు. తగిన బెంచ్ ముందుకు ఈ పిటిషన్ విచారణకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించారు. ఈ ఫైల్‌ను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ముందు ఉంచాలన్నారు. ఈ పిటిషన్‌పై గతంలో మరో న్యాయమూర్తి విచారణ జరపగా.. హైకోర్టులో తాజాగా రోషర్ మారడంతో ఈ పిటిషన్ జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు పరిధిలోకి వచ్చింది. పిటిషనర్ తరపు లాయర్.. అత్యవసర విచారణ జరపాలని కోరగా.. తాను విచారణ నుంచి తప్పుకొంటున్నట్లు జడ్జి ప్రకటించారు. గతేడాది మార్చి 18న ఏసీబీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఏబీవీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

దేశ భద్రత కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అత్యంత కీలక నిర్ణయం

- షింకున్ కనుమ క్రింద 4.1 కిలోమీటర్ల పొడవున సొరంగం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: భారత దేశాన్ని శత్రు దుర్భేద్యంగా తీర్చిదిద్దేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం అత్యంత కీలక నిర్ణయం తీసుకున్నారు. షింకున్ కనుమ క్రింద 4.1 కిలోమీటర్ల పొడవున సొరంగాన్ని నిర్మించేందుకు అనుమతి ఇచ్చారు. ఈ సొరంగంతోపాటు ఇరువైపులా అప్రోచ్ రోడ్లను కూడా నిర్మిస్తారు. దీనికి రూ.1,681.51 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఇది 2025 డిసెంబరు నాటికి పూర్తవుతుంది. బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మనాలీ-దార్చా-పదమ్-నీము యాక్సిస్‌లో ఈ సొరంగాన్ని నిర్మిస్తారు. దీంతో లడఖ్ కంచుకోటగా మారుతుంది. చలికాలం, వేసవి కాలం, వర్షాకాలం అనే తేడాలేవీ లేకుండా, అన్ని వేళల్లోనూ ఇక్కడికి రక్షణ దళాలను పంపించడానికి, ఆహారం, ఆయుధాల సరఫరాకు, చైనా, పాకిస్థాన్ దేశాల దుందుడుకు, దుర్మార్గపు చర్యలను తిప్పికొట్టడానికి వీలవుతుంది. దార్చా-పదమ్-నీము యాక్సిస్‌లో బ్లాక్ టాప్ రోడ్డును బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ 2019లో నిర్మించింది. సముద్ర మట్టం నుంచి 16,703 అడుగుల ఎత్తులో ఉన్న షింకున్ కనుమలో చలికాలంలో మంచు విపరీతంగా కురుస్తుంది. అందువల్ల ఈ రోడ్డును ఉపయోగించుకోలేకపోతున్నారు. లడఖ్ రక్షణకు ఈ రోడ్డు చాలా ముఖ్యమైనది. పాకిస్థానీ, చైనీస్ లాంగ్ రేంజ్ ఆయుధాలు, క్షిపణుల ఫైరింగ్ రేంజ్ నుంచి దీనికి రక్షణ ఉంటుంది. 2020 మే నెలలో వాస్తవాధీన రేఖ వద్ద చైనా సైన్యం దుందుడుకు చర్యకు తెగబడినపుడు తూర్పు లడఖ్‌కు ఆయుధాలను పంపేందుకు భారత సైన్యం దార్చా-పదమ్-నీము మార్గాన్ని ఉపయోగించుకుంది. షింకున్ కనుమ క్రింద సొరంగ నిర్మాణానికి అనుమతించడం చాలా వ్యూహాత్మక నిర్ణయమనే చెప్పాలి. దీనివల్ల మనాలీ-ఉష్షి-లేహ్ హైవేపై అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లోనూ అనుసంధానాన్ని సాధించవచ్చు.

కల్లు రుచి చూసిన షర్మిల..

జనగామ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి పాదయాత్ర కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలను షర్మిల తన పాదయాత్ర ద్వారా తెలుసుకుంటున్నారు.

షర్మిల పాదయాత్ర ద్వారా పల్లెపల్లెకు తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుం టూనే.. మరోవైపు అధికారంలోకి రావడమే లక్ష్యంగా వివిధ వృత్తుల కార్మికులతో షర్మిల మాట్లాడుతున్నారు. పాదయాత్రలో భాగంగా బుధవారం రోజు లక్ష్మీనారాయణపురం వద్ద షర్మిల కల్లు గీత కార్మికుడితో మాట్లాడారు. కల్లు తాగాలన్న కార్మికుడి విజ్ఞప్తి మేరకు షర్మిల నీరాను తాగి రుచి చూశారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని వైఎస్ షర్మిల హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పాలకుర్తి నియోజకవర్గంలో షర్మిల పాదయాత్రతో పాటు రేతవంత్ హాత్ సే హాత్ జోడో యాత్ర కూడా కొనసాగుతోంది.

దీంతో నియోజకవర్గంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవరుప్పుల మండలంలోని దుకాణాలను మూసివేయించారు. డ్రోన్ కెమెరాలతో పరిస్థితులను పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. కేసీఆర్‌ను, కేసీఆర్ కుటుంబ పాలనను టార్గెట్ చేస్తూనే మరోవైపు ఒకరిపై ఒకరు కూడా విమర్శలు చేసుకుంటూ ఉండడం ఆసక్తికరంగా మారింది.ఇద్దరు ఫైర్ బ్రాండ్లు ఒకే నియోజకవర్గంలో ఒకే చోట పాదయాత్ర చేయనుండడం ఇప్పుడు పోలీసులకు సవాల్ గా మారింది. పెద్ద పని పెట్టింది. షర్మిల పాదయాత్ర పేరును రేవంత్ రెడ్డి భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు.

రేవంత్ రెడ్డి చేస్తున్నది పాదయాత్రనో లేక దొంగ యాత్రనో అర్థం కావడం లేదని, ఆయన పాదయాత్ర పై సొంత పార్టీ నేతలే పెదవి విరుస్తున్నారు అంటూ ఆరోపణలు గుప్పించారు. రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని వైఎస్ షర్మిల విమర్శించారు. రేవంత్ రెడ్డి పిలక కేసీఆర్ చేతిలో ఉందని షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

హైదరాబాద్ ఫిబ్రవరి 16 (ఎకిస్ ప్రెస్ న్యూ స్);: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. జర్నలిస్టుల పై అట్రాసిటీ కేసు నమోదు చేయడాన్ని సవాలు చేస్తూ ఇద్దరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై ధర్మాసనం విచారణ జరిపింది. విధుల్లో ఉన్న జర్నలిస్టులకు ఎదుటివారు ఏ సామాజిక వర్గమో ఎలా తెలుస్తుంది? అని కోర్టు ప్రశ్నించింది. ఓ మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు ఎలా నమోదు చేస్తారని పోలీసుల ను నిలదీసింది. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలంటే ఫిర్యాదుదారు ఏ సామాజికవర్గానికి చెందినవారో నిందితులకు తెలిసి ఉండాలని, కానీ ప్రస్తుత కేసులో ఫిర్యాదుదారు కులం గురించి విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులకు తెలియదని అభిప్రాయపడింది. అందువల్ల జర్నలిస్టులపై ఎస్సీ, ఎస్టీ కేసు చెల్లదని న్యాయస్థానం స్పష్టం చేసింది. తమపై ఎస్సీ, ఎస్టీ చట్టం సెక్షన్ 3(2)(ఎ) కేసు నమోదు చేయడాన్ని సవాల్ చేస్తూ ఇద్దరు జర్నలిస్టులు హైకోర్టును ఆశ్రయించగా మంగళవారం ఈ పిటిషన్‌పై జస్టిస్ ఎం. మానవేంద్రనాథ్ రాయ్ విచారణ జరిపారు.

రూ.100 నాణెంపై ఎన్టీఆర్ బొమ్మ!

న్యూ డిల్లీ ఫిబ్రవరి 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ();తెలుగు సినీ దిగ్గజంగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపుని సొంతం చేసుకున్న నటుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు. టాలీవుడ్ లెజెండరీ నటులలో ఆయన తర్వాత ఎవరైనా ఉంటారు. అలాంటి ఎన్టీఆర్ తరువాత తెలుగుదేశం పార్టీ పెట్టి దేశ చరిత్రలో ఎవరికి సాధ్యం కాని విధంగా తొమ్మిది నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని కూల్చి అధికారంలోకి వచ్చారు. ఆ తరువాత మళ్ళీ ఓడిపోయిన మరోసారి అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు.ఇలా నటన నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన వాడిగా ఎన్టీఆర్ అరుదైన గౌరవాన్ని గుర్తింపుని సొంతం చేసుకున్నారు. తరువాత జరిగిన రాజకీయ పరిణామాలో ఎన్టీఆర్ అధికారానికి దూరం అయినా కూడా తెలుగు ప్రజలు గర్వించే వ్యక్తిగా ఆతన కీర్తి చిరస్థాయిగా మిగిలిపోతుంది. అయితే భారతరత్న అందుకోవాల్సిన వ్యక్తికి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తమకి వ్యతిరేక పార్టీ రాజకీయ నాయకుడు అనే ముద్ర వేసి ఇవ్వలేదనే ప్రచారం ఇప్పటికి ఉంది.ఇదిలా ఉంటే ఇన్నేళ్ళ తర్వాత ఎన్టీఆర్ కి కేంద్ర ప్రభుత్వం అరుదైన గౌరవం ఇవ్వనుంది. వంద రూపాయిల నాణెంపై ఎన్టీఆర్ బొమ్మ వేసి రిలీజ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఒప్పుకుంది. ఇక దీనికి సంబంధించి బీజేపీ నాయకురాలు ఎన్టీఆర్ కుమార్తె పురందరేశ్వరితో ప్రత్యేకంగా భేటీ అయ్యి నమూనాని చూపించినట్లు తెలుస్తుంది. ఇక నమూనాకి ఆమె కూడా అంగీకారం తెలిపినట్లుగా సమాచారం. ఇలా రిజర్వ్ బ్యాంకు ప్రముఖ లెజెండ్రీ వ్యక్తుల చిత్రాలతో నాణేలని రిలీజ్ చేస్తుంది. ఈ సారి సీనియర్ ఎన్టీఆర్ బొమ్మతో వంద రూపాయిల నాణెం రిలీజ్ చేయడానికి సిగ్నల్ ఇవ్వడం నిజంగా గొప్ప విషయం అని చెప్పాలి. తెలుగు దేశం పార్టీ కూడా అధికారంలో ఉన్న ఎప్పుడూ కూడా ఎన్టీఆర్ కి జాతీయ స్థాయిలో గౌరవం అందించే విధంగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు. అయితే బీజేపీ ప్రభుత్వంలో పురందరేశ్వరి భాగం కావడంతో ఇప్పుడు ఆమె కల్పించుకోవడంతో ఎన్టీఆర్ బొమ్మతో నాణెం విడుదల చేసి ఆయనకి గౌరవం ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధం కావడం విశేషం.

తెలంగాణలో నీటి ప్రాజెక్టులు బాగున్నాయి : సీఎం భగవంత్ మాన్

మెదక్, ఫిబ్రవరి 16: (నేటి నిజం ప్రతినిధి):సిద్దిపేట జిల్లాలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ పర్యటన కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, నీటి పారుదల ప్రాజెక్టులను ఆయన పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగా కొండ పోచమ్మ సాగర్ రిజర్వాయర్? ను పరిశీలించి.. ప్రాజెక్టును నిశితంగా పరిశీలించారు. ప్రాజెక్టు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంజాబ్ లో నీటిని కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నామని, అందులో భాగంగానే తెలంగాణలోని నీటి ప్రాజెక్టులను సందర్శించడం జరుగుతుందన్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం గురించి సమాచారం తెలుసుకునేందుకు నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి తెలంగాణ వద్ద డ్యామ్‌ను పరిశీలించేందుకు వచ్చాం అని సీఎం భగవంత్ మాన్ ట్వీట్ చేశారు. భూగర్భ జలాలను ఆదా చేసే సాంకేతికత గురించి సమాచారాన్ని తెలుసుకుంటామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం భూగర్భ జలాలను కాపాడేందుకు గ్రామాల్లో చిన్న డ్యామ్‌లు నిర్మించిందని, దాని వల్ల ఇక్కడ భూగర్భ జలాలు 2 మీటర్ల వరకు పెరిగాయన్నారు. అనంతరం మర్కుక్ మండలం ఎర్రవెల్లి, నర్సన్నపేట గ్రామాల మధ్యనున్న చెక్ డ్యాంను పరిశీలిస్తారు. ఆ తర్వాత మల్లన్ సాగర్, గజ్వేల్ పట్టణంలో మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చెందిన పాండవుల చెరువుని కూడా పరిశీలిస్తారు.

కేసీఆర్ పాలనలో దేవాలయాల అభివృద్ధి : మంత్రి గంగుల

కరీంనగర్, ఫిబ్రవరి 16: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్ని దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం కరీంనగర్ పట్టణంలోని 24వ డివిజన్ లో హనుమాన్ దేవాలయం అభివృద్ధి పనులకు మంత్రి గంగుల భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రత్యేకంగా 20 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ కుర్ర తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం
అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా
ఫిబ్రవరి 21,2023
ఉదయం
తెలుగుతల్లి విగ్రహానికి పుష్పాభిషేకం
ఉ.10.00 గం.లకు, అన్నమయ్య పార్కు ప్రాంగణం
సాయంత్రం
అన్నమయ్య కళావేదిక, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం, బృందావన్ గార్డెన్స్, గుంటూరు
సా.06.00 గం.లకు
అధ్యక్షత: సరస వచోనిధి డా.ఎం.లలితకుమారి
ముఖ్య అతిథి: డా.పాపినేని శివశంకర్
కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కార గ్రహీత
ఆత్మీయ అతిథి: చిటిపోతు మస్తానయ్య
దేవాలయ పాలకమండలి అధ్యక్షులు
పద్య గానం: ఈపూరి వెంకటరెడ్డి
పద్య కవి, గాయకుడు
గాదేపల్లి మల్లికార్జునుడు
కవి, గాయకుడు
ఆత్మీయ సత్కారం: డా. పి.వి.సుబ్బారావు
సాహితీ విమర్శకులు
ఈపూరి వెంక

ప్రపంచ భద్రతలో పెరుగుతున్న సంక్లిష్టతల నేపథ్యంలో వేగవంతమైన మార్పులను ఎదుర్కోవటానికి మరింత సహకారానికి పిలుపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:ఫిబ్రవరి 14, 2023న బెంగుళూరులో ఏరో ఇండియా 2023 సందర్భంగా జరిగిన రక్షణ మంత్రుల సదస్సులో రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ 27 దేశాల రక్షణ ఉ ఉప రక్షణ మంత్రులకు ఆతిథ్యం ఇచ్చారు. ఈ కాన్క్లేవ్ యొక్క విస్తృత ఇతివృత్తం 'షేర్డ్ ప్రోస్పెరిటి థ్రూ హెన్‌హన్స్డ్ ఎంగేజ్ మెంట్ ఇన్ డిఫెన్స్ ' (స్పీడ్). కెపాసిటీ బిల్డింగ్ (పెట్టుబడులు, ఆర్ అండ్ డి, జాయింట్ వెంచర్లు, సహ అభివృద్ధి, సహ ఉత్పత్తి మరియు రక్షణ పరికరాల ఏర్పాటు ద్వారా), శిక్షణ, అంతరిక్షం, ఏఐ మరియు సముద్ర భద్రత కలిసి వృద్ధి చెందడానికి లోతైన సహకారానికి సంబంధించిన అంశాలను పరిష్కరించాలని సదస్సు కోరింది.

ప్రపంచ భద్రతలో పెరుగుతున్న సంక్లిష్టతల నేపథ్యంలో మరింత సహకారం అవసరమని రక్షణ మంత్రి తన ప్రారంభ ప్రసంగంలో వివరించారు. భౌగోళిక రాజకీయాలు మరియు భద్రతా వాస్తవాలు ఇప్పటివరకు కనిపెట్టని వేగంతో మారుతున్న ప్రస్తుత యుగాన్ని 'స్పీడ్' ఈవెంట్ ఇతివృత్తం వివరిస్తుందని ఆయన పేర్కొన్నారు. అటువంటి వేగవంతమైన మార్పులకు ప్రతిస్పందించడానికి రియల్‌టైమ్ సహకారానికి ఆయన పిలుపునిచ్చారు.

ఆర్థిక వ్యవస్థ, భద్రత, ఆరోగ్యం లేదా వాతావరణం డొమైన్‌లో ఏదైనా పెద్ద మార్పు ప్రపంచ ప్రతిధ్వనిని కలిగిస్తుందని మరియు ఏదైనా ఒక ప్రాంతానికి సంబంధించి శాంతి, భద్రతకు ముప్పు ఏర్పడినప్పుడు ప్రపంచం మొత్తం దాని ప్రభావాన్ని అనేక విధాలుగా అనుభవిస్తుందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అభిప్రాయపడ్డారు. ఒకదానితో ఒకటి అనుసంధానించబడిన మరియు నెట్‌వర్క్ ప్రపంచంలో షాక్‌లు మరియు అవాంతరాల నుండి అలాగే ఇతర దేశాల సమస్యల నుండి ఒకరి స్వంత దేశాన్ని నిరోధించడం అసాధ్యం అని ఆయన స్పష్టం చేశారు.

ఉమ్మడి, సురక్షితమైన మరియు సుసంపన్నమైన భవిష్యత్తు కోసం అందరి ఆందోళనలు సముచితంగా పరిష్కరించబడతాయని నిర్ధారించడానికి శిఖరాగ్ర సమావేశాలు, సదస్సులు వంటి పరస్పర చర్యలపై ఆయన ఉద్ఘాటించారు.

నియమాల ఆధారిత అంతర్జాతీయ క్రమానికి భారతదేశ స్టాండ్‌ను రక్షణమంత్రి పునరుద్ఘాటించారు. ఇందులో "సరియైనది అనే ప్రవృత్తి అన్ని సార్వభౌమ దేశాల మధ్య న్యాయం, సహకారం, గౌరవం మరియు సమానత్వం యొక్క నాగరికత భావన ద్వారా భర్తీ చేయబడింది". అని చెప్పారు. ఒక దేశానికి వ్యతిరేకంగా మరొక వర్గానికి చెందిన ఏ వర్గానికి లేదా కూటమితో సంబంధం లేకుండా భారతదేశం అన్ని దేశాలు ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిందని ఆయన స్పష్టం చేశారు.

''ప్రపంచంలోని కొత్త ఆలోచనలను భారతదేశం ఎల్లప్పుడూ ఆహ్వానిస్తుంది. వివిధ ఆలోచనల కలయిక మరియు పోటీ భారత్‌ను గ్లోబల్ ఐడియేషన్ సెంటర్‌గా మార్చింది. మన ప్రాచీన తత్వం పరస్పర ప్రయోజనాల కోసం మాత్రమే కాకుండా, కేవలం లావాదేవీల విధానం నుండి మానవాళిని ఒకే కుటుంబంగా గుర్తించే దిశగా ఒక స్వాగతమైన అడుగు ముందుకు వేస్తుంది" అని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కొవిడ్-19ని ఎదుర్కోవటానికి ప్రపంచ ప్రయత్నాలను ఆయన ప్రస్తావించారు. ప్రపంచ శ్రేయస్సును పంచుకోవడానికి విభిన్న రంగాలలో అన్ని దేశాల మధ్య ఎక్కువ సమన్వయం అవసరమని, వీటిలో రక్షణ మరియు భద్రత చాలా ముఖ్యమైనవి అని కొవిడ్ మహమ్మారి తెలిపిందని చెప్పారు.

రక్షణమంత్రి సామూహిక భద్రతను అభివృద్ధి మరియు శ్రేయస్సు కోసం సైన్ క్వా నాన్ (అవసరమైన పరిస్థితి)గా అభివర్ణించారు. ఉగ్రవాదం, అక్రమ ఆయుధాల వ్యాపారం, డ్రగ్స్ స్మగ్లింగ్, మానవ అక్రమ రవాణా మొదలైనవి ప్రపంచ భద్రతకు విఘాతం కలిగిస్తున్నాయని ఆయన ఉద్ఘాటించారు. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు కొత్త వ్యూహాలను రూపొందించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. "పాత పితృస్వామ్య లేదా నయా వలసవాద నమూనాలతో ఇటువంటి భద్రతా సమస్యలను ఎదుర్కోవడాన్ని భారతదేశం విశ్వసించదు. మేము అన్ని దేశాలను సమాన భాగస్వాములుగా పరిగణిస్తాము. అందుకే, ఒక దేశం యొక్క అంతర్గత సమస్యలకు బాహ్య లేదా అతి జాతీయ పరిష్కారాలను విధించడాన్ని మేము విశ్వసించము. సహాయం అవసరమైన దేశాల జాతీయ విలువలు మరియు పరిమితులను గౌరవించని ఉపన్యాసాలు లేదా కట్-అండ్-డ్రైడ్ సొల్యూషన్స్ ఇవ్వడంపై మాకు నమ్మకం లేదు. బదులుగా, మన భాగస్వామ్య దేశాల సామర్థ్యాన్ని పెంపొందించడానికి మేము మద్దతు ఇస్తున్నాము, తద్వారా వారు తమ స్వంత విధానాలకు అనుగుణంగా విధిని నిర్దేశించుకోవచ్చు ''అని చెప్పారు.

సైనికంగా లేదా సాంకేతికంగా అభివృద్ధి చెందిన కొన్ని ధనిక దేశాలు ఉన్నాయని అయితే మద్దతు అవసరమైన పలు దేశాలకు తమ పరిష్కారాలను నిర్దేశించే హక్కు వారికి లేదని అన్నారు. సమస్యలను పరిష్కరించడంలో ఈ టాప్ డౌన్ విధానం దీర్ఘకాలంలో ఎప్పుడూ నిలకడగా ఉండదని చెప్పారు. ఇది అప్పుల ఊబి, స్థానిక జనాభా నుండి ప్రతిస్పందన మరియు సంఘర్షణకు దారితీస్తుందని అన్నారు. సంస్థలు మరియు సామర్థ్యాలను పెంపొందించే పరంగా సహాయం అందించడంపై దృష్టి పెట్టాలని తద్వారా దిగువ స్థాయి పరిష్కారాలు సహాయం పొందుతున్న దేశాల తత్వానికి అనుగుణంగా రావాలని ఆయన నొక్కి చెప్పారు. ఈ విధానంతో భారతదేశం ముందుకు సాగుతోందని రక్షణమంత్రి ఇతర రక్షణ మంత్రులకు తెలియజేశారు.

"మేము జాతీయ ప్రాధాన్యతలు మరియు సామర్థ్యాలకు అనుగుణంగా భాగస్వామ్యాన్ని అందిస్తున్నాము. మేము మీతో కలిసి నిర్మించాలనుకుంటున్నాము, మేము మీతో కలిసి ప్రారంభించాలనుకుంటున్నాము, మేము మీతో కలిసి సృష్టించాలనుకుంటున్నాము మరియు మేము మీతో అభివృద్ధి చేయాలనుకుంటున్నాము. మేము సహజీవన సంబంధాలను సృష్టించాలనుకుంటున్నాము, ఇక్కడ మనం ఒకరి నుండి ఒకరు నేర్చుకోవచ్చు, కలిసి ఎదగవచ్చు మరియు అందరికీ విజయవంతమైన పరిస్థితిని సృష్టించవచ్చు, "అని ఆయన అన్నారు, కొనుగోలుదారు మరియు విక్రేతల క్రమానుగత సంబంధాన్ని కోడ్ డెవలప్‌మెంట్ మరియు సహ ఉత్పత్తికి అధిగమించడానికి ప్రభుత్వ ప్రయత్నాన్ని రక్షణమంత్రి పునరుద్ఘాటించారు.

బ్రహ్మాండ దేశంలో రూపొందించబడుతున్న పటిష్టమైన రక్షణ ఉత్పాదక పర్యావరణ వ్యవస్థ గురించి ఈ ఏరో ఇండియా ద్వారా రక్షణ మంత్రులు తెలుసుకుంటారని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ విశ్వాసం వ్యక్తం చేశారు. విచారణలు, వ్యాఖ్యలు ఉ ఫీడ్‌బ్యాక్ ద్వారా వారి అవసరాలు మరియు అంచనాలను పంచుకోవాలని ఆయన వారిని కోరారు. ఇది పరిశ్రమకు ముఖ్యమైన అభ్యాస అవకాశాన్ని అందిస్తుందన్నారు.

ఈ సదస్సులో 27 దేశాల నుండి రక్షణ ఉ డిప్యూటీ డిఫెన్స్ మంత్రులు, 15 మంది రక్షణ మరియు సర్వీస్ చీఫ్‌లు మరియు 80 దేశాల నుండి 12 మంది శాశ్వత కార్యదర్శులతో సహా అనేక దేశాల నుండి 160 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. రక్షణ మరియు భద్రతా రంగాలలో భారతదేశ అద్భుతమైన వృద్ధి మరియు భాగస్వామ్యాన్ని ధృవీకరించారు.

నిర్వహణ మరియు సహాయ కార్యక్రమాల్లో స్వదేశీకరణ ఆవశ్యకతను నొక్కి చెప్పిన శ్రీ రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:భారత దేశాన్ని మెయింటెనెన్స్, రిపేర్ మరియు ఓవర్‌హాల్ (ఎంఆర్ఓ) హబ్‌గా అభివృద్ధి చేయడానికి ఉమ్మడిగా కృషి చేయాలని రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. మన రక్షణ పరికరాలు మరియు వ్యవస్థలను రక్షించడానికి మరియు మన రక్షణ దళాలను సంరక్షించడానికి ఎంఆర్ఓ సేవల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఫిబ్రవరి 14, 2023న ఏరో ఇండియా 2023లో భారత వైమానిక దళం నిర్వహించిన "సస్టెన్స్ ఇన్ ఎంఆర్ఓ అండ్ అబ్సోలెసెన్స్ మిటిగ్రేషన్: ఓపి కెపబిలిటి హెన్‌హెన్సర్స్ ఇన్ ఎయిరోస్పేస్ డొమైన్" అనే అంశంపై జరిగిన సెమినార్ ప్రారంభ సెషన్‌లో ఆయన ప్రసంగించారు. స్వదేశీ పరికరాలను ఉపయోగించడం ద్వారా మన రక్షణ దళాల విశ్వాసం మరియు నైతికత బలపడుతుందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అభిప్రాయపడ్డారు. భౌగోళిక-రాజకీయ పరిణామాల కారణంగా భారతదేశం తన రక్షణ రంగాన్ని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటోందని, జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి మన రక్షణ దళాలకు అత్యుత్తమ పరికరాలు మరియు ప్లాట్‌ఫారమ్‌లను అందుబాటులో ఉంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. పోరాట సంసిద్ధతతో పాటు రక్షణ ఉత్పత్తి మరియు సంసిద్ధతలో ఆత్మనిర్భర్తపై ప్రభుత్వం దృష్టి సారించిందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఫలితంగా రక్షణ ఉత్పత్తి రంగంలో భారత్ ముందుకెళ్తోందని వివరించారు.

ఆకాష్ వెపన్ సిస్టమ్, ఎల్‌సిఏ తేజస్, లాంగ్ రేంజ్ సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్స్, అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ మరియు 15 లైట్ కంబాట్ హెలికాప్టర్ 'ప్రచండ్'కు ఆర్డర్ వంటి ఐఏఎఫ్‌లో స్వావలంబనను అభివృద్ధి చేయడానికి చేపట్టిన పలు కార్యక్రమాలను రక్షణ మంత్రి జాబితా చేశారు. భవిష్యత్తులో సాయుధ దళాలలో 160 ప్రచండ్ హెలికాప్టర్లు ఉంటాయని కూడా ఆయన తెలియజేశారు. సాయుధ బలగాలు ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ఈ చర్యలు దోహదపడతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. "మనం అత్యుత్తమ పరికరాలు మరియు వ్యవస్థలను కొనుగోలు చేయవలసి ఉన్న నేపథ్యంలో భారత రక్షణ రంగాన్ని బలోపేతం చేయడానికి మన స్వంత పరికరాలు మరియు వ్యవస్థలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలి" అని ఆయన అన్నారు.

స్వదేశీకరణకు ఊతమివ్వాల్సిన అవశ్యకతపై శ్రీ రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ 'బయ్ ఇండియన్-ఐడిడిఎమ్' కేటగిరీలో కనీసం 50% స్వదేశీ కంటెంట్ అవసరం. ప్రస్తుతం నిర్వహణను కలిగి లేదని పేర్కొన్నారు. సేకరణ ఖర్చుతో పాటు నిర్వహణ మరియు మద్దతు 50% స్వదేశీ కంటెంట్ కలిగి ఉండాలని సూచించారు. రక్షణ ఉత్పత్తుల మొత్తం జీవిత కాలంలో వాటి ధరను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరాన్ని ఆయన ఇంకా సూచించారు. "సేవ మరియు నిర్వహణతో సహా అధిక విలువ కలిగిన రక్షణ పరికరాల లైఫ్ సైకిల్ ధరను కొనుగోలు చేసే సమయంలో ఈ ఉత్పత్తులపై వారి వినియోగించదగిన జీవితకాలం మొత్తం వ్యయం స్పష్టమైన అంచనా కోసం మరియు డబ్బుకు మంచి విలువను పొందేందుకు వీలుగా పరిశీలించాలి" అని ఆయన సూచించారు. ఇది మొత్తం ఆర్థికపరమైన చిక్కులను అర్థం చేసుకోవడానికి మరియు నిర్దిష్ట రక్షణ పరికరాలలో స్వదేశీకరణ స్థాయిని అంచనా వేయడానికి కూడా వీలు కల్పిస్తుందని ఆయన అన్నారు.

భద్రతా రంగంలోనే కాకుండా స్వయం ప్రతిపత్తి పరంగా కూడా ఐఏఎఫ్ కొత్త శిఖరాలను అందుకోగలదని రక్షణ మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. స్వావలంబన కలిగిన వైమానిక దళాన్ని నిర్మించే ప్రయత్నాలను ప్రోత్సహిస్తుందని సెమినార్ నిర్వహించడం అభినందనీయమన్నారు. సిరియా మరియు టర్కీలో భూకంపాల సమయంలో ఐఏఎఫ్ అంకితభావాన్ని మరియు దాని పాత్రను మొదటి ప్రతిస్పందనగా మరియు సహాయక చర్యలను కూడా ఆయన ప్రశంసించారు. ఈ ప్రయత్నాలు అంతర్జాతీయ సంబంధాలకు భారతదేశ సహకారాన్ని మరియు ప్రపంచం పట్ల దాని కర్తవ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు.

ప్రారంభ సెషన్‌లో రక్షణ మంత్రి ఐఏఎఫ్ ఎలక్ట్రానిక్ మెయింటెనెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఇ-ఎంఎంఎస్)ని కూడా ప్రారంభించారు. ఇ-ఎంఎంఎస్ అనేది ప్రపంచంలో అమలు చేయబడిన అతిపెద్ద మరియు సాంకేతికంగా సంక్లిష్టమైన డిజిటల్ ఎంటర్‌ప్రైజ్ అసెట్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్‌లలో ఒకటి. ఐఏఎఫ్‌కు చెందిన ఇన్నోవేషన్ మరియు స్వదేశీకరణ అవసరాల సంకలనాలు మరియు ఐఏఎఫ్ మెయింటెనెన్స్ జర్నల్ కూడా విడుదల చేయబడ్డాయి. అంతకుముందు ప్రారంభ సెషన్‌లో ఎయిర్‌స్టాఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి స్వాగత ప్రసంగం చేశారు. లెగసీ ఫ్లీట్‌ల అప్‌గ్రేడేషన్ మరియు పోషణ కోసం ఎంఎస్ఎంఈలు మరియు స్టార్టప్‌ల సహకారాన్ని ఆయన హైలైట్ చేశారు. ఐఏఎఫ్ సామర్థ్యాన్ని పెంపొందించడం మరియు సాంకేతికతలను సమీకరించడం, ఆర్ అండ్ డి కేంద్రాలను ఏర్పాటు చేయడం మరియు సాయుధ దళాల భవిష్యత్తు అవసరాలను తీర్చడానికి ఆచరణీయ వ్యాపార ప్రణాళికలను రూపొందించడం వంటి ఐఏఎఫ్ లక్ష్యాలలో అవకాశాలను తీసుకోవాలని ఆయన ఏరోస్పేస్ మరియు రక్షణ పరిశ్రమను కోరారు. పార్ట్ టైమింగ్ మరియు ఔట్‌సోర్సింగ్ ద్వారా ఓవర్‌హాల్‌కు భారీ సంభావ్యత ఉందని కూడా ఆయన వివరించారు. ఐఏఎఫ్ నుమారు 65,000 విడిభాగాల జీవితాలను ఎలా విజయవంతంగా స్వదేశీకరించిందో కూడా ఆయన ప్రస్తావించారు.

ఐఏఎఫ్ స్వదేశీకరణ మరియు ఆర్ఓహెచ్ అవసరాలపై రెండవ సెషన్ దృష్టి సారించింది. 'ఎంఆర్ఓకు స్కోప్, వాడుకలో లేని తగ్గింపు ఉ మరమ్మతు సాంకేతికత అభివృద్ధి, సర్టిఫికేషన్ ప్రక్రియ, ఎంఆర్ఓ అవకాశాలు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై పరిశ్రమ దృక్పథం మరియు షెల్ఫ్ టెక్నాలజీలో వాణిజ్యపరంగా అవకాశాలు మరియు సవాళ్ల ఈ సదస్సులో చర్చనీయాంశాలుగా ఉన్నాయి.

ఐఏఎఫ్ ఆదాయ స్వదేశీకరణ మరియు మరమ్మత్, ఓవర్‌హాల్ (ఆర్ఓహెచ్) అవసరాలను ప్రైవేట్ సంస్థకు తెలియజేయడానికి ఈ సెమినార్ జరిగింది. ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం ప్రణాళికలను రూపొందించడానికి పరిశ్రమ మరియు ఐఏఎఫ్‌కు ఇది ఒక వేదికను అందించింది. ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, హర్యానా ఉప ముఖ్యమంత్రి శ్రీ దుష్యంత్ చౌతాలా, రక్షణ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, రక్షణ దళాలు, డిపిఎస్‌యులు, డిఆర్‌డిఓ, ప్రైవేట్ పరిశ్రమలు (భారత కంపెనీలతో సహకరిస్తున్న విదేశీ ఓఈఎంలతో సహా), ఐఏఎఫ్ సిబ్బంది మరియు ప్రతినిధులు వివిధ ఆపరేషనల్ మరియు మెయింటెనెన్స్ డైరెక్టరేట్లు కూడా సదస్సులో పాల్గొన్నారు.

కోలేటి ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు.. కోలేటి దామోదర్

కరీంనగర్, ఫిబ్రవరి 16: (నేటినిజం ప్రతినిధి): కోలేటి ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ తెలిపారు. గురువారం రామగుండం, గోదావరిఖని ప్రాంతాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఒక రోజు ముందుగానే సేవా కార్యక్రమాల్లో భాగంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. గుజరాత్‌లోని సూరత్‌లో ప్రత్యేకంగా తయారు చేయించిన 23వేల చీరలను స్వయంగా దామోదర్ మహిళలకు అందించారు. కోలేటి ఫౌండేషన్ ద్వారా ఏడాదికాలంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. వరదలు వచ్చిన సమయంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందించామని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా తమవంతుగా మహిళల కోసం చీరలను అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నెంబర్ వన్ : స్పీకర్ పోచారం

నిజామాబాద్, ఫిబ్రవరి 16: సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ అని, మరే రాష్ట్రంలో కూడా ఇన్ని పథకాలు లేవు అని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం బాన్సువాడలోని కోటగిరి మండలం సుద్దులం తాండలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో స్పీకర్ పోచారం మాట్లాడుతూ? కుల , మతాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదు అన్నదే నా లక్ష్యం అన్నారు. సీఎం దయతో బాన్సువాడ నియోజకవర్గానికి రాష్ట్రంలో అత్యధికంగా 11,000 రెండు పడకల గదుల ఇళ్ళు మంజూరు అయ్యాయి అన్నారు. త్వరలోనే మూడు లక్షల రూపాయల పథకం వస్తుందని, అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరు చేయిస్తామన్నారు. తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండడానికి అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం పెడుతున్నారు, గర్భిణీలకు మరింత బలవర్ధకం కోసం నూతనంగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అందిస్తున్నారు, డెలివరీ అయిన తరువాత కేసీఆర్ కిట్ ఇస్తున్నారుఅన్నారు. గిరిజన బాలికల కోసం ప్రత్యేకంగా బాన్సువాడ గ్రామీణ మండలం హన్మాజిపేట-కోనాపూర్ గ్రామాల మధ్యలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేస్తూ నిన్న ఊ జారీ అయిందన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్ పథకం కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉందన్నారు. రైతుబంధు పథకం ద్వారా ఎకరాకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయంగా ఇస్తున్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందుతుందన్నారు.

ఇండ్ల రుణాలపై వడ్డీరేట్లను సవరించిన ఎస్బీఐ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:ఇండ్ల రుణాలపై ఎస్బీఐ వడ్డీరేట్లను సవరించింది. గతవారం ఆర్బీఐ 25 బేసిక్ పాయింట్లు పెంచడంతో రెపోరేట్ 6.50 శాతానికి చేరుకున్న సంగతి తెలిసిందే. దీంతో ఎస్బీఐలో ఇండ్ల రుణాలపై వడ్డీరేట్లు పెరిగాయి. ఫలితంగా నెలవారీ వడ్డీరేట్ (ఈఎంఐ) మరింత భారం కానున్నది. ఎస్బీఐ తన ఎంసీఎల్ఆర్, ఈబీఎల్ ఆర్, ఆర్ఎల్ఎల్ఆర్ రుణాలపై వడ్డీరేట్లు 10 బేసిక్ పాయింట్లు సవరించింది. తక్షణం పెంచిన వడ్డీరేట్లు అమల్లోకి వస్తాయని తెలిపింది. ఎస్బీఐ వెబ్‌సైట్ ప్రకారం నెల, మూడు నెలల గడువు గల రుణాలపై ఎంసీఎల్ఆర్ 8 నుంచి 8.10 శాతానికి పెరిగింది. ఆరు నెలలు, ఏడాది గడువు గల రుణాలపై ఎంసీఎల్ఆర్ 8.40, 8.50 శాతానికి పెరిగాయి. ఆటోమొబైల్ తోపాటు హోం, పర్సనల్ లోన్లపై వడ్డీరేట్లు ఎంసీఎల్ఆర్‌తోనే గణిస్తారు. ఇక రెండేండ్ల గడువు గల ఇండ్ల రునాలపై ఎంసీఎల్ఆర్ 8.50 నుంచి 8.60, మూడేండ్ల గడువు గల రుణాలపై 8.60 నుంచి 8.70 శాతానికి పెంచుతున్నట్లు ఎస్బీఐ తెలిపింది.సిబిల్ స్కోర్ 800 పాయింట్లు అంతకంటే ఎక్కువగా ఉంటే ఇండ్ల రుణాలపై వడ్డీరేటు 9.15 శాతం అమలు అవుతుంది. రిస్క్ ప్రీమియం ఉండదు. క్రెడిట్ స్కోర్‌ను బట్టి రిస్క్ ప్రీమియం నిర్ణయిస్తారు. సిబిల్ స్కోర్ తగ్గినా కొద్దీ రిస్క్ ప్రీమియం పెరిగి వడ్డీరేట్ల పెంపునకు దారి తీస్తుంది. సాధారణంగా రిస్క్ ప్రీమియం ప్రకారం 10 బేసిక్ పాయింట్లు వడ్డీరేటు పెరుగుతుంది.సిబిల్ స్కోర్ 750 -799 మధ్య ఉంటే వడ్డీరేటు 9.25 శాతం, సిబిల్ స్కోర్ 700-749 మధ్య ఉంటే వడ్డీరేటు 9.35 శాతం, క్రెడిట్ స్కోర్ 650-699 మధ్య ఉంటే వడ్డీరే ట్లు 9.45 శాతంగా ఖరారవుతుంది. ఇక మహిళా రుణ గ్రహీతలకు అదనంగా రుణాలపై వడ్డీరేటుపై 0.05 శాతం మినహాయింపు ఇస్తున్నది ఎస్బీఐ. ఈ మినహాయింపును వచ్చే మార్చి నెలాఖరు వరకు పొడిగిస్తున్నట్లు తెలిపింది.

పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని ఈనెల 22న విజయవాడలో భారీ సభ

హైదరాబాద్ ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ప్రజలలో చైతన్యం కల్పించడానికి ఈనెల 22న విజయవాడలో బీసీ సేన ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ జలపాలని నిర్ణయించారు. ఈరోజు రెండు రాష్ట్రాలకు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణకు చెందిన బీసీ సేన నాయకులు ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో బీసీ భవన్ లో సమావేశం జరిపారు. ఈ సమావేశానికి బర్క్ కృష్ణ యాదవ్, సొంటి నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ సభకు ప్రతి జిల్లా నాయకులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తామన్నారు. ఆర్. కృష్ణయ్య ప్రంగిస్తూ ఈ దేశంలో గత 75 సంవత్సరాల గా పాలించిన కేంద్ర ప్రభుత్వాలు బీసీలకు ఏ రంగంలో కూడా జనాభా ప్రకారం వాట్ ఇవ్వలేదు. ఉద్యోగ రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలలో కనీస ప్రాతినిధ్యం లభించలేదు ఇది ప్రజాస్వామ్య దేశం ప్రజాస్వామ్యంలో అన్ని సామాజిక కులాలకు వారి వారి జనాభా ప్రకారం అన్ని రంగాలలో వాటా ఇవ్వాలి కానీ 70 సంవత్సరాలు గడిచిన వాటా ఇవ్వడం లేదు. బి.సి లంటే ఉత్పత్తి కులాలు. దేశ సంపద సృష్టిస్తున్నారు. కాని సంపద అనుభవించే హక్కు లేదు. అవకాశం లేదు. పన్నులు కట్టే దేశ బడ్జెట్ ఇస్తున్నారు. కాని బడ్జెట్ లో కనీస వాటా లేదు. ఓట్లు వేసి అధికారం ఇస్తున్నారు. కాని అధికారులు బి.సి లకు వాటా ఇవ్వడం లేదు. ఈ దేశం లో బి.సిలకు ఇలా అన్యాయం జరుగుతుందన్నారు. ఇది ప్రజస్వామ్యదేశం అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి, వారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలి. అప్పుడు దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి ఉంటుంది. అందుకోసం బి.సిలకు రావలసిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరుగాలి. బి.సిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు-వాటా కల్పించవలసిన సమయం ఆసన్నమైనది. 75 సంవత్సరాల ప్రజాస్వామ్య వ్యవస్థలో 56 శాతం జనాభా గల బి.సి లకు రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగ రంగంలో 9 శాతం. పారిశ్రామిక రంగంలో ఒక శాతం, ప్రైవేటు రంగంలోని ఉద్యోగాలలో 5 శాతం ప్రాతినిధ్యం లేదంటే బి.సి లకు జనాభా ప్రకారం వాటా ఇవ్వవలిసిన ఆవశ్యకతను తెలుపుతుంది. ఈ సమావేశానికి బర్క కృష్ణయ్య, సొంటి నాగరాజు, లాల్ కృష్ణ, కృష్ణయాదవ్, గొరిగే మల్లేష్, వేముల రామ కృష్ణ, సి. రాజేందర్, శ్రీశైలం, రాములు తదితరులు ఉన్నారు.

ఈక్విటీ పార్టిసిపేషన్ ద్వారా మూలధనాన్ని ఎలా పెంచుకోవచ్చు?

హైదరాబాద్ ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఆలస్యంగా, గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లు ప్రైవేట్ ఈక్విటీ అనే బజ్‌వర్డ్ వైపు మొగ్గు చూపుతున్నాయి. ఇది తమ వృద్ధి పథాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్న కంపెనీలకు మూలధనం యొక్క అత్యంత ప్రభావవంతమైన మూలం. గ్రోత్ క్యాపిటల్ ((గ్రోత్ ఈక్విటీ లేదా ఎక్స్‌పాన్షన్ క్యాపిటల్ అని కూడా పిలుస్తారు) అనేది నాటకీయ వృద్ధి సంభావ్యతతో జీవిత-చక్ర పరివర్తన ఈవెంట్‌కు గురవుతున్న పరిపక్వ కంపెనీలలో పెట్టుబడి అవకాశం. కార్యకలాపాల విస్తరణ, కొత్త మార్కెట్లలోకి ప్రవేశించడం, లాభదాయకమైన కొనుగోళ్లు చేయడం మరియు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం మొదలైనవి.ప్రతిగా, ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడిదారులు గ్రోత్ క్యాపిటల్‌లో పెట్టుబడి పెట్టడం ద్వారా లాభదాయకమైన రాబడిని పొందవచ్చని ఉం క్యాపిటల్ మేనేజ్‌మెంట్ కంపెనీకి చెందిన ఆర్థిక నిపుణులు అంటున్నారు. భారతదేశంలో, అనేక కంపెనీలు గ్రోత్ క్యాపిటల్ స్టేజ్‌లో ముఖ్యమైన ఆస్తులను భద్రపరచడానికి ప్రైవేట్ ఈక్విటీ స్టైల్ స్ట్రక్చర్‌లను అవలంబించాయి. గ్రోత్ క్యాపిటల్ అనేది కంపెనీలు వృద్ధి చెందడానికి మరియు విస్తరించేందుకు సహాయపడే ఒక రకమైన ఫైనాన్సింగ్, నగదు, రుణాలు లేదా ఈక్విటీని అందించడం ద్వారా వారి దీర్ఘ-కాలాన్ని సాధించడంలో సహాయపడతాయి. లక్ష్యాలు.

గ్రోత్ దిగుబడులను పొందేందుకు ఒక వ్యూహాత్మక మార్గంఈక్విట

హర్యానా సహకార శాఖ ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం.. కేంద్రమంత్రి అమిత్ షా చేతుల మీదుగా కర్నాల్‌లో కార్యక్రమ నిర్వహణ..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:హర్యానాలోని కర్నాల్‌లో సహకార శాఖకు చెందిన వివిధ ప్రాజెక్టులకుకేంద్ర హోం, సహకార మంత్రి అమిత్ షా శంకుస్థాపన చేశారు. కొన్ని ప్రాజెక్టులకు ఆయన చేతుల మీదుగా ప్రారంభోత్సవం కూడా జరిగింది. హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్‌తో సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అమిత్ షా ప్రసంగిస్తూ, వ్యవసాయ, హస్తకళా ఉత్పత్తులన్నింటిని ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే సహకార ఎగుమతి విభాగాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఇటీవలే నిర్ణయం తీసుకుందని అన్నారు. వివిధ మార్కెట్లు. రాష్ట్రాలు కూడా తమ సొంత ఎగుమతి విభాగాలను ఏర్పాటు చేసుకోవాలని, భారత ప్రభుత్వ సంస్థలో ఆ ఎగుమతి ఆ విభాగాలకు సభ్యత్వం ఉండాలని తాను అప్పట్లోనే విజ్ఞప్తి చేశానని అమిత్ షా చెప్పారు. ఇందుకు సంబంధించి హర్యానా ప్రభుత్వం చాలా చక్కగా కృషి చేసిందని ఆయన అన్నారు.

దేశంలో సహకార మంత్రిత్వ శాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలనేది సహకారంతో సంబంధం ఉన్న ప్రజల చిరకాల కోరికగా ఉందని అమిత్ షా అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన 75వ సంవత్సరంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని, సహకార మంత్రిత్వ శాఖను కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని అన్నారు. నుమారు ఏడాదిన్నర పదవీ కాలంలో భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వ శాఖ అనేక రంగాల్లో కొత్త పుంతలు తొక్కిందన్నారు. దేశంలోప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (పి.ఎ.సి.ఎస్.) పటిష్టతకు ముందుగా శ్రీకారం చుట్టామని, వాటి కోసం అధునాతన నిబంధనలను ఏర్పాటు చేశామని, కామన్ సర్వీస్ సెంటర్‌లు (సి.ఎస్.సి.లు)గా పి.ఎ.సి.ఎస్.లు వని చేసేందుకు ఇటీవలే అనుమతించామని చెప్పారు. ఇప్పుడు 20 విభిన్న కార్యకలాపాలను ఇపుడు ఈ పి.ఎ.సి.ఎస్.లు నిర్వహించగలుగుతున్నాయని ఆయన అన్నారు.

హర్యానాలోని కర్నాల్‌లో అత్యాధునిక సౌకర్యాలతో ఈ కేంద్రం నిర్మితమైందని అమిత్ షా అన్నారు. సహకార ఎగుమతి విభాగం, బెస్టింగ్, బ్రాండింగ్, బ్యాంక్ లింకేజీ, లెటర్ ఆఫ్ క్రెడిట్ నుంచి ఎగుమతి వరకు అన్ని ఏర్పాట్లు ఇక్కడ చేస్తామని చెప్పారు. హర్యానా కేంద్ర సహకార సమాఖ్య (హాఫెడ్) ఇప్పటి వరకు రూ.650 కోట్ల విలువైన ఎగుమతులను సాధించిందన్నారు. హర్యానా పాడి పరిశ్రమ సహకార సమాఖ్య ఆధ్వర్యంలో ఉమ్మడి జంతు సంరక్షణ కేంద్రాన్ని హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ స్థాపించారని, పశుగ్రాసం, వెటర్నరీ వైద్యం, టీకాలు వేయడం వంటి అనేక కార్యకలాపాలు ఈ కేంద్రంతో ముడిపడి ఉన్నాయని అమిత్ షా చెప్పారు. దీనితో పేదలకు పశు పోషణతో అనుబంధం ఏర్పడటమే కాకుండా, గ్రామం అంతటా పూర్తి పరిశుభ్ర వాతావరణం నెలకొంటుందని, గోబర్‌గ్యాస్‌ను కూడా ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు.

దాదాపు రూ.200 కోట్లతో సహకార పాల ప్లాంట్‌ను కూడా ఈరోజు ఇక్కడ ప్రారంభించినట్లు అమిత్ షా తెలిపారు. రోజుకు 5 లక్షల లీటర్ల పాలను ప్రాసెస్ చేయగల సామర్థ్యంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. చాలా మంది పశువుల పెంపకందార్లకు ఇది ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. అంతే కాకుండా రూ.150 కోట్లతో ఇథనాల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారని, ఇది 90 వేల లీటర్ల రోజువారీ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉందని అన్నారు. ఇథనాల్ కలపడం వల్ల మన దేశంలో పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతులు తగ్గుతాయని, ఈ సేంద్రియ ఇంధనం వల్ల పర్యావరణ పరిరక్షణ కూడా సాధ్యమవుతుందని అన్నారు. 2014లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడిన నాటికి పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమం ఒక శాతం కంటే తక్కువగా ఉందని, అది నేడు 10శాతానికి మించి పెరిగిందని, 2025 నాటికి దాన్ని 20శాతానికి పెంచుతామని అమిత్ షా చెప్పారు. దీనివల్ల దేశంలో చక్కెర మిల్లుల ఆదాయం పెరుగుతుందని, వ్యవసాయ ఉత్పాదనలు, పశు సంతతి మార్కెట్ (ఎ.పి.ఎం.సి.) వ్యర్థాలు, వరి ధాన్యం వ్యర్థం వినియోగంలోకి వస్తుందని అన్నారు. దిగుమతులపై దేశం చేసే ఖర్చు కూడా భారీగా తగ్గుతుందని అన్నారు.

సహకార సంఘాలను ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా, గ్రామీణ ఆర్థిక కార్యకలాపాలకు వెన్నెముకగా నిలిచేలా మార్చేందుకు ప్రజల్లో తగిన అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని, ఇందుకోసం ఇంటర్నెట్ రేడియో 'సహకారిత వాణి'ని కూడా ఈరోజు ఇక్కడ ప్రారంభించామని అమిత్ షా తెలిపారు. వ్యవసాయం, జంతువుల పెంపకం, పాల నాణ్యత మెరుగుదల తదితర అంశాలకు సంబంధించిన ప్రధాన శాస్త్రీయ సమాచారం... 'సహకారిత వాణి' ద్వారా ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా రైతులకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్.సి.డి.సి.) ఈరోజు వివిధ సహకార సంఘాల పనుల కోసం హర్యానాకు రూ. 10,000 కోట్లు విడుదల చేసిందని, దీనిని రైతుల సహకార సంఘాలకు తక్కువ వడ్డీకి అందిస్తామని ఆయన చెప్పారు.

సహకార వాతావరణానికి అనుగుణంగా హర్యానాను మార్చేందుకు ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఎంతో కృషి చేశారని అమిత్ షా అన్నారు. హర్యానా ఎప్పుడూ దేశ భద్రతతో ముడిపడి ఉంటోందని, సాయుధ బలగాల్లోని ప్రతి పదవ సైనికుడు హర్యానా రాష్ట్రానికి చెందిన వ్యక్తేనని ఆయన అన్నారు. ఇది సాహసవంతుల హృదయ వేదిక కావడం హర్యానాకు గర్వకారణమని అన్నారు. ఆహార ధాన్యాలు, పాల ఉత్పత్తిలో హర్యానా రైతు దేశంలోనే రెండవ స్థానం సాధించడం ఒక భారీ విజయమని అన్నారు. హర్యానా క్రీడాకారులు కూడా దేశానికి ఎన్నో పతకాలు సాధించి పెట్టారని అమిత్ షా అన్నారు. ఈనాడు దేశంలోనే పూర్తి విద్యావంతులైన పంచాయితీలు కలిగిన ఏకైక రాష్ట్రం హర్యానా మాత్రమేనని ఆయన అన్నారు. ప్రతి ఇంటికి గ్యాస్ స్టవ్ అందించడం ద్వారా దేశంలోనే మొదటి పొగ రహిత రాష్ట్రంగా హర్యానాను మార్చేందుకు ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు. ఇది కాకుండా, ప్రతి ఇంటికి మరుగుదొడ్ల ఏర్పాటులో కూడా హర్యానా మొదటి స్థానంలో ఉందని, బహిరంగ మల విసర్జన రహిత ప్రాంతాలను (ఒ.డి.ఎఫ్.ను) గరిష్ట సంఖ్యలో కలిగిన గ్రామాలు హర్యానాలోనే ఉన్నాయన్నారు. హర్యానాలో పారిశ్రామికోత్పత్తి వృద్ధి రేటు నేడు 10 శాతంగా ఉందన్నారు. ఇది కాకుండా, అతిపెద్ద సాఫ్ట్‌వేర్ ఎగుమతిదారు హర్యానా గా అవతరించబోతోంది, 4,119 స్టార్టప్‌లను నమోదు చేయడం ద్వారా, స్టార్టప్‌ల రంగంలో కూడా హర్యానా ముందంజలో ఉందని అన్నారు. దేశంలో తయారయ్యే మొత్తం కార్లలో 50శాతం హర్యానా ఒక్కటే ఉత్పత్తి చేస్తుందని అన్నారు. సహకార రంగం అభివృద్ధికోసం ఈ రోజున హర్యానా కూడా అనేక కార్యక్రమాలు చేపట్టిందని, ఈ చర్యలు పేదలలోని నిరుపేదలకు 'సంజీవని' గా పనిచేస్తాయని అమిత్ షా అన్నారు.

జిల్లా సహకార బ్యాంకులను మొండి బాకీల రహితంగా (ఎన్.ఎ.ఎ. రహితంగా) మార్చేందుకు కార్యాచరణ ప్రారంభించామని కేంద్ర మంత్రి తెలిపారు. దేశంలోని సహకార సంఘాలకోసం ఒక పెద్ద పథకాన్ని ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నిర్దేశించారని అమిత్ షా అన్నారు. ఈ పథకం కింద 2025వ సంవత్సరంలోగా దేశంలోని ప్రతి పంచాయతీలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పి.ఎ.సి.ఎస్.లు) ఏర్పాటవుతాయని, 2 లక్షల కొత్త పి.ఎ.సి.ఎస్.లు తయారవుతాయని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలో 65వేల పి.ఎ.సి.ఎస్.లు ఏర్పడ్డాయని, వచ్చే మూడేళ్ల కాలంలో 2 లక్షల పి.ఎ.సి.ఎస్.లను రూపొందించాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. సహకార సంఘం ఎంత భారీ స్థాయికి చేరబోతుందన్నది దీన్నిబట్టి తెలుస్తోంది. ప్రభుత్వం కొత్త సహకార విధానాన్ని కూడా తీసుకొచ్చిందని ఆయన తెలిపారు.

ఐపీసీ సీఆర్‌పీసీ చట్టాలలో సమూల మార్పులు: అమిత్ షా

న్యూఢిల్లీ ఫిబ్రవరి 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్;; ఐపీసీ సీఆర్‌పీసీ చట్టాలలో సమూల మార్పులు తీసుకురానున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. రానున్న రోజుల్లో ఫోరెన్సిక్ ఎవిడెన్స్ చట్టాల్లో చాలా మార్పులు రానున్నాయని సంచలన ప్రకటన చేశారు. మాదక ద్రవ్యాల వ్యాపారులపై కఠినమైన శిక్షలు విధించబడ్డాయన్నారు. గురువారం ఢిల్లీలో జరిగిన పోలీసు వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి అమిత్ షా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీ పోలీసులకు మొబైల్ ఫోరెన్సిక్ సైన్స్ వ్యాన్‌లు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వ్యాన్‌లు.. కేసులను త్వరగా ఛేదించడంలో, సాక్ష్యాలను సేకరించడంలో సహాయపడ తాయన్నారు. ఫోరెన్సిక్ సైన్స్ వ్యాన్లు.. 6 సంవత్సరాలు కంటే ఎక్కువ శిక్ష విధించే కేసులలో చాలా ముఖ్యమైన వన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వామపక్ష తీవ్రవాదాన్ని దాదాపు అదుపులోకి తీసుకువచ్చామని అమిత్ షా పేర్కొన్నారు. ఈశాన్య భారతంలో... ఉన్న తీవ్రవాద గ్రూపులతో చర్చలు జరిపి వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చామన్నారు. స్వాతంత్ర్యానికి ముందు పోలీసుల పనిలో సేవ లేదని.. ఇప్పుడు అది మారిందన్నారు. కరోనా సమయంలో... ఢిల్లీ పోలీసులు చేసిన సేవలు అమోఘం అని హోం మంత్రి ప్రశంసించారు. జీ-20 (ఉ-20) ఈవెంట్‌కు పలు దేశాల అధ్యక్షులు హాజరవుతున్నందున ఢిల్లీ పోలీసులు చాలా అప్రమత్తంగా ఉండాలని అమిత్ షా సూచించారు.

సాంస్కృతిక కార్యక్రమాలలో అవకాశం కల్పించడం పట్ల స్థానిక కళాకారుల హర్షం

-ఎమ్మెల్యే రమేష్ బాబుకు సన్మానం

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 16: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి సందర్భంగా జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో స్థానిక కళాకారులకి అవకాశం కల్పించడం పట్ల జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య జిల్లా కళాకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే రమేష్ బాబును జిల్లా సమాఖ్య కళాకారులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే రమేష్ బాబుకు సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు ఎల్ల పోశెట్టి, గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు, జిల్లాఅధ్యక్షులు సావన పల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, కోశాధికారి బుర్రి శంకరయ్య, సాంస్కృతిక కార్యదర్శి వెంపటి సంతోష్ కుమార్, ప్రచార కార్యదర్శి ఆడెపు ద్వితీయచనీదు, మొగిలోజు లక్ష్మీరాజం, ఎర్రదేవయ్య తదితర కళాకారులు పాల్గొన్నారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ మహిళా అభ్యర్థులకు కొనసాగిన శారీరక సామర్థ్య, దేహదారుఢ్య పరీక్షలు

కరీంనగర్, ఫిబ్రవరి 16: (నేటినిజం ప్రతినిధి): ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు కొనసాగుతున్న శారీరక సామర్థ్య, దేహదారుఢ్య పరీక్షల్లో భాగంగా రెండవరోజు మహిళా అభ్యర్థులకు జరిగాయి. కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి.

గురువారంనాడు జరిగిన పరీక్షలకు 1163 మంది హాజరుకావాల్సి ఉండగా 903 మంది హాజరయ్యారు. 186 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. పరీక్షల్లో 493మంది అర్హత సాధించారు. 410 మంది అర్హత సాధించలేకపోయారు. 74మంది అభ్యర్థులు అనారోగ్యం, ఇతర కారణాలను చూపుతూ ధృవీకరణపత్రాలు సమర్పించారు. ధృవపత్రాల పరిశీలన అనంతరం సదరు అభ్యర్థులకు ఇతర తేదీల్లో హాజరయ్యేందుకు అనుమతించారు.

తొలుత అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన, బయోమెట్రిక్, రిజిస్ట్రేషన్, రిస్ట్ బ్యాండ్ టాగింగ్, ఆర్ఎఫ్ఐడీ బిబ్ జాకెట్లను ధరింపజేశారు. 800 మీటర్ల పరుగులో అర్హత సాధించిన అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలతో పాటు లాంగ్ జంప్, షాట్ పుట్ విభాగాల్లో పరీక్షలను నిర్వహించారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి కన్నా ముందే పరీక్షలు జరుగుతున్న కేంద్రానికి వచ్చి క్యూలో ఉండాలని పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడుసూచించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి(పరిపాలన) జి చంద్రమోహన్, ఏసిపిలు వెంకటరెడ్డి, కాశయ్య, ప్రతాప్, ఎస్బిఐ జి వెంకటేశ్వర్లు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మునిరత్నం, సూపరింటెండెంట్ ఎవిఎన్ చారి, .. ఇన్స్పెక్టర్లు మాధవి, బి సంతోష్ కుమార్, సృజన్ రెడ్డి, రవీందర్, ఆర్ఐలు జానిమియా, సురేష్, రమేష్, మురళి, మల్లేశంలతోపాటుగా మినిస్టీరియల్ విభాగం అధికారులు, సిబ్బంది, పలువురు పోలీసు అధికారులు, వైద్యాధికారులు, సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మానవతా హృదయంతో స్పందించి6నెలల చిన్నారిని ప్రేమతో లాలించిన ఏసిపి ప్రతాప్

గురువారంనాడు జరిగిన శారీరక సామర్థ్య, దేహదారుఢ్య పరీక్షలకు హాజరైన హుజురాబాదనకు చెందిన దంపతులు కొండ్రా అనూష సంపత్ లకు చెందిన 6నెలల చిన్నారిని సిటిసి ఆవరణలో చెట్లకింద కూర్చుని వారి బందువులు పట్టుకున్నారు. విధినిర్వహణలో ఉన్న ఏసిపి ప్రతాప్ అక్కడికి వెళ్ళి ఆచిన్నారిని ఎత్తుకుని లాలించారు. ఖాకీ యూనిఫారం ధరించిన పోలీసులు కఠినంగా ఉండరని, తాముకూడా ఈ సమాజంలోని సభ్యులమేననంటూ మానవతా హృదయంతో ఆ చిన్నారిని తీసుకుని ఎత్తుకుని లాలించారు. ఈ 'దృష్యాన్ని చూసిన పలువురు పోలీసు అధికారులు ఏసిపి ప్రతాప్ ను అభినందించారు.

హనుమకొండ బస్ స్టాండ్ అభివృద్ధికి చర్యలు

హనుమకొండ, ఫిబ్రవరి 16:(నేటినిజం ప్రతినిధి): హనుమకొండ ఆర్.టి.సి బస్ స్టాండ్ విస్తరణ,ఆధునికరణ కోసం చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆర్.టి.సి మేనేజింగ్ డైరెక్టర్ వి.సి సజ్జనార్ తో కలిసి బస్ స్టాండ్ అభివృద్ధి, సుందరీకరణపై సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం బస్ స్టాండ్ పరిసరాలలో కలియతిరుగుతూ ప్రయాణికులతో ఆర్.టి.సి అందిస్తున్న సేవల గురించి తెలుసుకున్నరు. అనంతరం చేపట్టాల్సిన అభివృద్ధి పనులను సజ్జనార్ దృష్టికి చీఫ్ విప్ తీసుకెళ్లారు. 13 ఎకరాల్లో ఉన్న హనుమకొండ బస్ స్టాండ్ నుండి వివిధ డిపోలు చెందిన 1600 ల బస్సులు ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేరవేస్తూ ప్రజా రవాణాలో అత్యంత ముఖ్య పాత్రను పోషిస్తున్నాయని చీఫ్ విప్ అన్నారు. దాదాపు 45 ఏండ్ల క్రితం నిర్మించబడ్డ హనుమకొండ బస్ స్టాండ్ ను మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునికరించాల్సిన అవసరం ఉందని తప్పకుండా ఆర్.టి.సి అభివృద్ధిపై వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, సంబంధిత మంత్రి అజయ్ కుమార్ అలాగే రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, సంస్థ ఎం.డి సజ్జనార్ ల చొరవతో హనుమకొండ ఆర్.టి సి బస్ స్టాండును చాలా సుందరంగా తీర్చిదిద్దుతామని వినయ్ భాస్కర్ అన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్, ఐపీఎస్ మాట్లాడుతూ ప్రజా రవాణాకు ప్రాణం లాంటి ఆర్.టి.సి పరిరక్షణ మనందరి బాధ్యతాయని, సంస్థ అభివృద్ధికి వినూత్నమైన విధానాలతో ముందుకు సాగుతూ సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేస్తున్నారని వారికి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోని పలు ముఖ్య బస్ స్టాండ్లను ఇప్పటికే గొప్పగా తీర్చిదిద్దడం జరిగిందని అలాగే హనుమకొండ బస్ స్టాండ్ విస్తరణ మరియు అభివృద్ధి గొప్పగా చేపడుతామని ఆయన అన్నారు. అందుకోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సజ్జనార్ ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ప్రావీణ్య, రీజనల్ మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట తప్పిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కింది

-పట్టణాధ్యక్షుడు సాగరం వెంకటస్వామి

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 16: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గుడి ముందు గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చి ప్రతి సంవత్సరం 100 కోట్లు ఇస్తానని మాట తప్పిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చని పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు. అభివృద్ధి చేస్తానని చెప్పి32 ఎకరాలు చెరువు కుడిపేసి, స్వామివారి పుష్కరిణి కళ్యాణ ఘట్టాన్ని క్యూలైన్స్ పెద్దగా చేస్తానని, శివ కళ్యాణం, రామ కళ్యాణం వేదికలు ఏర్పాటు చేస్తానని, నాంపల్లి గుట్టపై ఘాట్రోడ్ ఏర్పాటు చేస్తానని మభ్యపెట్టి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. దీనికి స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యమే కారణం అన్నారు. ఎమ్మెల్యే స్థానికంగా ఉండకపోవడం, పనుల మీద పట్టు లేకపోవడం దీనికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు పాత సత్యలక్ష్మి, చంద్రగిరి శ్రీనివాస్, భీమ్ రాజు కనకరాజ్, దాడి మల్లేశం, గడ్డం రేణుక, వస్తాద్ అంజయ్య, మర్రిపల్లి రాజు, వనపర్తి శంకర్, నాగుల రాము, మెండరాజు తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున్ కుటుంబాన్ని పరామర్శించిన కోరంకనకయ్య

-మల్లికార్జున్ కుటుంబానికి అండగా ఉంటాం

- భద్రాద్రి కొత్తగూడెం జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య

ఖమ్మం, ఫిబ్రవరి 16: (నేటినిజం ప్రతినిధి): మల్లికార్జున్ కుటుంబానికి తాము అండగా ఉంటామని భద్రాద్రి కొత్తగూడెం జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య హామీ ఇచ్చారు. మండలంలోని పండితాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మేకల మల్లికార్జున్ దశదిన కర్మలకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కార్యకర్తలు, నాయకులు కష్టసుఖాల్లో పాలు పంచుకోవడంలో తృప్తి ఉంటుందని కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తనకు తెలియజేయాలని వారిని ఆదుకోవడంలో ముందుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్, గ్రామ సర్పంచ్ మూడు దుర్గా, జ్యోతి, కృష్ణ ప్రసాద్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పగడాల నాగరాజు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్, బండారు ప్రభాకరీ యాదవ్, యాదవ సంఘం ఇల్లందు మండల అధ్యక్షులు పుట్ట ఉపేంద్ర యాదవ్, మత్స్య శాఖ అధ్యక్షులు మేకల మల్లిఖార్జున్ యాదవ్, చింతల పెద్ద వెంకయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బానోత్ నరసింహ నాయక్, గ్రామ పెద్దలు శీలం పుల్లయ్య, బండి ఉపేందర్, మేకపోతుల మహేష్, ఎల్ హెచ్చిఎస్ మండల అధ్యక్షులు భుక్యా నాగేంద్రబాబు నాయక్, ఎంఆర్ పియస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, సోమనబోయిన మల్లికార్జున్, బి శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఏడవ గవర్నింగ్ బాడీ సమావేశానికి అతిథ్యమిచ్చిన మహీంద్రా యూనివర్శిటీ

నూతన, డిజిటల్ ఆధారిత సెంట్రల్ లైబ్రరీ ప్రారంభించిన ఆనంద్ మహీంద్రా

భావి విస్తరణ ప్రణాళికలు, విద్యాభాగాస్వామ్యాలు చర్చించారు

వినూత్నమైన, పరిశ్రమ సంబంధిత ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు

హైదరాబాద్, ఫిబ్రవరి 16: మహీంద్రా యూనివర్శిటీ యొక్క ఏడవ గవర్నింగ్ బాడీ సమావేశం ఇటీవల జరిగింది. మహీంద్రా యూనివర్శిటీ ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రా తో పాటుగా బోర్డ్ సభ్యులు వినీత్ నయ్యర్, పూర్వ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్, టెక్ మహీంద్రా ; సీపీ గుర్నానీ , చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ? మేనేజింగ్ డైరెక్టర్, టెక్ మహీంద్రా ; డాక్టర్ యాజులు మేదూరి, వైస్ ఛాన్సలర్, మహీంద్రా యూనివర్శిటీ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో సభ్యులు భావి విస్తరణ ప్రణాళికలు, ఇతర విద్యా భాగస్వామ్యాలను గురించి చర్చించారు. ఈకోల్ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులు ఫ్యాకల్టీ వినూత్నమైన ప్రాజెక్ట్‌లను ప్రదర్శించారు. ఈ ప్రాజెక్ట్‌లలో బై?డైరెక్షనల్ చార్జర్ వంటివి సైతం ఉన్నాయి. రోబోటిక్స్ ల్యాబ్‌కు చెందిన విద్యార్థులు హ్యూమన్ ఆర్మ్ రీహాబిలిటేషన్ కోసం ఎక్సో?సూట్ డెమో ఇచ్చారు. వీటితో పాటుగా అటానమస్ గైడెడ్ వెహికల్ , లగోరీ కోసం ప్రోజెక్టైల్ లాంచర్ వంటివి ప్రదర్శించారు. ఆనంద్ మహీంద్రా , యూనివర్శిటీ సెంట్రల్ లైబ్రరీ ప్రారంభించారు. ఈ నూతనడిజిటల్ లైబ్రరీలో ఆర్ఎఫ్ఐడీ ఆధారిత ఆటోమేషన్ వ్యవస్థ ఉంది. ఈ వై ఫై ఆధారిత లైబ్రరీలో ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు కోసం ప్రత్యేక ఏర్పాట్లు సైతం ఇక్కడ ఉన్నాయి.

నిరుపేద దళిత కుటుంబానికి డాక్టర్ గోలి మోహన్ భరోసా



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 16: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గంలోని నాంపల్లి గ్రామంలో అల్వాల ప్రవళి అనే దళిత మహిళ ఇటీవల చనిపోగా, బాధిత కుటుంబాన్ని డాక్టర్ గోలి మోహన్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించి, ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం అయినాల్ అల్వాల విజయ్ కి ఇద్దరు కుమార్తెలు, చిన్నపిల్లలు ఉన్నారని, కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని భరోసా కల్పించారు. రాబోయే రోజుల్లో ఇద్దరు అమ్మాయిలకు తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రవళిక భర్త విజయ్ కి తన వంతు సహకారం అందిస్తానని అన్నారుఎం

నిరుపేద దళిత కుటుంబమైనటువంటి ఈ పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో నాంపల్లి గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహకారం అందిస్తానని, చదువుకున్న యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడల రవి, రాజు, అక్షయ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాజన్న భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 16: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ దేవస్థానంలో జరిగే మ